https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 147 | కర్నూలు | గురువారం, 12 అక్టోబర్ 2023 | పేజీలు 09 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari



## చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ నేతల తప్పుడు ప్రచారం

- నేరం జరగలేదని ఎక్కడా చెప్పడం లేదు
- కక్షసాధింపు చర్యలు ఎక్కడా లేవన్న సజ్జల



**అమరావతి,అక్టోబర్11(శ్రీచక్ర) :**
చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి వైఎస్ ఆర్‌సీపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన ఆయన జగన్ కక్ష సాధింపుతో చేశారని చెప్పడం కరెక్ట్ కాదన్నారు. నేరం జరగలేదని మాత్రం వారు ఎక్కడా చెప్పడం లేదని విమర్శించారు. స్కిల్ డెవలప్ మెంట్ స్కాంలో చంద్రబాబును పూర్తి ఆధారాలతో సీఐడీ అరెస్ట్ చేసిందన్నారు. అలాంటప్పుడు కక్ష సాధింపు చర్య ఎక్కడ అని ప్రశ్నించారు. వందల కోట్లకు పైగా ప్రజాధనాన్ని చంద్రబాబు దుర్వి నియోగం చేశారన్నారు. ఊరు, పేరు లేకుండా అగ్రిమెంట్ తయారు చేసుకున్నారన్నారు. సీమెన్స్ కూడా ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తమకు సంబంధం లేదని తెలిపింది. ఫేక్ ఇన్వాయిస్‌తో నిధులను పక్కదారి పట్టించారన్నారు. ఈ కేసుకు సంబంధించి.. **(మిగతా2లో)**

## ఖరీఫ్‌లో ధాన్యం..

# కొనుగోళ్లకు ఏర్పాట్లు


- మద్దతు ధరలు దక్కేలా చర్యలు
- ధాన్యంతో పాటు చిరుధాన్యాల కొనుగోళ్లు
- పాడిలో మహిళారైతులకు చేయూత
- అధికారులతో సమీక్షలో సీఎం జగన్ ఆదేశాలు



**అమరావతి,అక్టోబర్11(శ్రీచక్ర) :**
ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా, మద్ధతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్దతు ధర ఇవ్వడంతో పాటు, జీఎల్టీ రూపంలో క్వింటాలుకు సుమారు రూ.250లపైనే అదనంగా రైతులకు లభిస్తోందన్నారు.ఇలాంటి విప్లవాత్మక నిర్ణయాలతో రైతులకు మేలు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు మేలుజరిగేలా చూడాలన్నారు. ఎప్పటిలానే మిల్లర్లు, మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా నివారించాలని సీఎం ఆదేశం ఇచ్చారు.ఎట్టిపరిస్థితుల్లోనూ రైతులు మిల్లర్లను ఆశ్రయించాల్సిన అవసరం రాకూడదన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలతో పాటు పౌర సరఫరాల శాఖలపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమీక్షించారు. 2

## చంద్రబాబుకు హైకోర్టులో స్వల్ప ఊరట

- అంగళ్లు కేసులో అరెస్ట్ చేయొద్దంటూ ఆదేశాలు



**అమరావతి, అక్టోబర్11(శ్రీచక్ర) :**
తనపై ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసులపై చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ల విషయంలో ఏపీ హైకోర్టు స్వల్ప ఊరట ఇచ్చింది. అంగళ్లు కేసులో గురువారం వరకు అరెస్టు చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాత్రం వచ్చే సోమవారం వరకు అరెస్టు చేయవద్దని ఆదేశించింది.ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ భోజన విరామం తర్వాత హైకోర్టులో వాదనలు కొనసాగాయి. ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్ పెండింగ్‌లో ఉందని ఏజీ శ్రీరామ్ తెలిపారు. ఈ దశలో చంద్రబాబుకు మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని ఏజీ శ్రీరామ్ కోరారు. చంద్రబాబును అరెస్టు చేసే అవకాశం ఉందని.. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. ఇప్పటికే చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. గత నెల రోజులకు పైనుంచి ఆయన రాజమహేంద్రవరం లోని సెంట్రల్ జైలులో ఉంటున్నారు. మరోవైపు, తనపై సీఐడీ నమోదు చేసిన కేసులు తప్పుడు అని, వాటిని కొట్టేయాలని చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ ఇంకా విచారణ దశలోనే ఉంది. విజయవాడ ఏసీబీ కోర్టులో చంద్రబాబు తరపు న్యాయవాదులు వేసిన రైట్ టు ఆడియెన్స్ పిటిషన్‌ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది. అంగళ్లు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుల్లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను, వాదనలో జరిగిన పరిణామాలను ఏసీబీ కోర్టు జడ్జికి చంద్రబాబు, సీఐడీ తరపు న్యాయవాదులు వివరించారు. ÷బైర్ నెట్ కేసులో పీటీ వారెంటుపై వాదనలు వినిపించేందుకు తాము రెడీగా ఉన్నామని సీఐడీ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు.

## జర్నలిస్టుల ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం





- జిల్లా కలెక్టర్ డా.సృజన హామీ

**కర్నూలు, అక్టోబర్ 11(శ్రీచక్ర) :**
జగన్నాథ గట్టులోని జర్నలిస్ట్ ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని జిల్లా కలెక్టర్ డా.సృజన హామీ ఇచ్చారు. జగన్నాథ గట్టులోని జర్నలిస్టుల ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బుధవారం జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ డా.సృజనని కలిసి వినతి అందజేశారు. దిన్నదేవర పాడులోని జర్నలిస్టు ప్లాట్లు కొంతమంది అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్న విషయమును కలెక్టర్ దృష్టికి తేగ స్పందించిన కలెక్టర్ అక్కడ అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేసేలా అధికారులను ఆదేశించారు. తక్షణ చర్యలు తీసుకున్నందుకు జర్నలిస్టులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులు అక్కడ ఇల్లు నిర్మించుకునేలా మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అప్రోచ్ రోడ్డు, ఇంటర్నల్ రోడ్డుతో పాటు విద్యుత్ సదుపాయాలు కల్పించేలా చర్యలు గైకొనాలని కోరారు. అయితే వీటిపై స్పందించిన కలెక్టర్ తక్షణమే ఇంటర్నల్ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ప్లాట్లు ఉన్న జర్నలిస్టులందరికీ.. ఇల్లు కట్టించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ఆ ఆదేశాలు రాగానే ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి జర్నలిస్టుల సమస్య పరిష్కారం చూపాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే అందుకు తాను కూడా సహకరిస్తానని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ మౌర్య ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, సాయికుమార్ నాయుడు, రాష్ట్ర నాయకులు హరినాథ్ రెడ్డి, జర్నలిస్టు సొసైటీ ప్రధాన కార్యదర్శి, సిటీ కేబుల్ నిర్వాహకులు మహేష్, సీనియర్ జర్నలిస్ట్ లు కృష్ణారెడ్డి, సత్యన్న, విట్టల్ శెట్టి,మల్లి కార్జున, సుబ్బయ్య, ఏపీజేఎఫ్ వీడియో జర్నలిస్ట్ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు రామస్వామి, మోహన్ , సీనియర్ ఫోటోగ్రాఫర్స్ ఆంజనేయులు, శ్రీనివాసులు, ఉరుకుందు,చంద్రమోహన్, సూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజు ముగిసిన లోకేశ్ విచారణ

- అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగారు
- సంబంధం లేని ప్రశ్నలే వేశారన్న లోకేశ్



**విజయవాడ,అక్టోబర్11(శ్రీచక్ర) :**
ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో 2వ రోజు టీడీపినేత నారా లోకేశ్ సీఐడీ విచారణ ముగిసింది. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో లోకేశ్‌ను సీఐడీ విచారించింది. 6 గంటలపాటు నారా లోకేశ్‌ను విచారించినట్లు తెలుస్తోంది.రెండు రోజుల విచారణలో ఇన్నర్ రింగ్ రోడ్ కేసుతో సంబంధం లేని ప్రశ్నలే అడిగారని.. సీఐడీ పోలీసులు తన రెండు రోజుల సమయం వృధా చేశారని నారా లోకేష్ ఆరోపించారు. రెండో రోజు బుధవారం సీఐడీ ఆఫీసులో విచారణకు హాజరైన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. సంబంధం లేని ప్రశ్నలు పదేపదే అడిగారన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్‌తో తనకేం సంబంధమని నారా లోకేశ్ ప్రశ్నించారు. ఒక్క రోజు మాత్రమే విచారించమని హైకోర్టు చెప్పిందని ఆయనా తనను రెండో రోజు రావాలని నోటీసులు ఇచ్చారన్నారు. సీఐడీ అడిగిందని తాను రెండోరోజు కూడా హాజరయ్యానన్నారు. ఈ కేసులో మరోసారి రావాలని ఏమైనా లేఖ ఇస్తారా అని అడిగానని..కానీ తన ప్రశ్న కు సీఐడీ అధికారులు సమాధానం చెప్పలేదన్నారు. రెండోరోజు 47 ప్రశ్నలు అడిగారు. అవి కూడా నిన్న అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగారని, వాషింగ్ మెషీన్‌లో వేసి తిప్పినట్టుగా మంగళవారం అడిగిన ప్రశ్నలే తిప్పి.. తిప్పి అడిగారని కొత్త వేమీ అజగలేదున్నారు. భువనేశ్వరి ఐటీ రిటర్న్ డాక్యుమెంట్ నా ముందు పెట్టి ప్రశ్నించారు. భువనేశ్వరి ఐటీ రిటర్న్ మీ వద్దకు ఎలా వచ్చిందని దర్యాప్తు అధికారిని అడిగితే సమాధానం చెప్పలేదన్నారు. దీనిపై న్యాయ పరంగా పోరాటం చేయాలనుకుంటున్నానని స్పష్టం చేశారు. ఇన్నర్ రింగ్‌రోడ్డుకు సంబంధించి కేవలం నాలుగైదు ప్రశ్నలు మాత్రమే అడిగారు. నా శాఖకు సంబంధం లేని ప్రశ్నలు పదే పదే అడిగారన్నారు. హెరిటేజ్ కొనుగోలు చేసిన 9 ఎకరాలు గూగుల్ ఎర్త్‌లో చూపించారని.. అయితే ఐఆర్ఆర్ వల్ల హెరిటేజ్ భూములు కోల్పోయినట్టు చూపించారన్నారు. హెరిటేజ్ భూమి ఐఆర్ఆర్‌లో పోతున్నట్లుగా తనకు ఇప్పుడే తెలిసిందన్నారు. ఐఆర్ఆఆర్ అలైన్ మెంట్‌లో తనకు , కుటుంబ సభ్యులకు ఎలాంటి పాత్ర లేదు. పదేళ్ల నుంచి మా కుటుంబ సభ్యల ఆస్తులు ప్రకటిస్తున్నామని అన్నారు. రెండురోజుల పాటు తన సమయం వృథా చేశారని అన్నారు. స్కిల్ కేసులో సంతకాలు పెట్టిన ఇద్దరు అధికారులను ఎందుకు విచారించట్లేదని లోకేష్ ప్రశ్నించారు. ప్రేమ్‌చంద్రారెడ్డి, అజేయ కల్లంను ఎందుకు విచారించట్లేదు. పాలసీ ఫ్రేమ్ చేసిన చంద్రబాబును మాత్రం రిమాండ్‌కు పంపారన్నారు. లింగమనేని రమేశ్ ఇంట్లో అద్దెకు ఉంటూ రూ.27లక్షలు రెంటల్ అడ్వాన్స్ కట్టారని చెప్పారు. రెంటల్ అడ్వాన్స్‌కు సంబంధించి ఐటీ రిటర్న్‌లో లేదని చెప్పారు. ఐటీ రిటర్న్‌లకు సంబంధించి ఆడిటర్‌ను అడగాలని చెప్పా. ఇంట్లో ఉండి అద్దె చెల్లిస్తే క్విడ్ ప్రోకో ఎలా అవుతుందని అని లోకేశ్ ప్రశ్నించారు. లోకేష్‌కు సీఐడీ అధికారులు మళ్లీ నోటీసులు జారీ చేయకపోవడంతో.. మళ్లీ విచారణకు హాజరయ్యే అంశంపై స్పష్టత లేదు. ఇప్పటికే ఈ కేసులో సెక్షన్లు మార్చామని... 41ఏ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తామని కోర్టుకు చెప్పారు.

## రాజస్థాన్ ఎన్నికల తేదీలో స్వల్పమార్పు

### 23కు బదులు 25కు మార్చిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,అక్టోబర్11(శ్రీచక్ర) :**
ఇటీవలే తెలంగాణ సహా 5 రాష్ట్రాల ఎన్నికల తేదీల్ని ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం రాజస్థాన్ ఎన్నికల తేదీలో స్వల్ప మార్పులు చేసింది. ఛత్తీస్‌గఢ్ మినహా మిగిలిన తెలంగాణ, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్‌లో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్టు వెల్లడించింది. డిసెంబర్ 3న అన్ని రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. మిగతా అన్ని చోట్లా ఎలాంటి మార్పులు లేకపోయినా..రాజస్థాన్ పోలింగ్ తేదీల్లో మాత్రం మార్పులు చేసింది. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 23న ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ ఆ తేదీని నవంబర్ 25కి మార్చింది. అదే రోజున రాష్ట్రంలో చాలా పెళ్లిళ్లు,శుభకార్యాలూ ఉన్నాయట. వీటిని దృష్టిలో పెట్టుకుని తేదీలో మార్పు చేసింది. నవంబర్ 23న రాష్ట్రంలో భారీ సంఖ్యలో శుభకార్యాలు, పెళ్లిళు ఉన్నాయి. వీటి వల్ల ప్రజా రవాణాకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది. అంతే కాదు. పోలింగ్ శాతం కూడా తక్కువయ్యే ప్రమాదముంది. అందుకే ఎన్నికల తేదీని నవంబర్ 25కి మార్చుతున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ సారి ఎన్నికల్లో బీజేపీకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశాలున్నాయని అంచనా వేసింది ఒపీనియన్ పోల్. కాంగ్రెస్‌కి 64 సీట్లు, బీజేపీకి 132 స్థానాలు దక్కుతాయని తెలిపింది. నాలుగు స్థానాల్లో ఇతరులు గెలిచే అవకాశముంది. మొత్తంగా చూస్తే..కాంగ్రెస్‌కి 59-69,బీజేపీకి 127-137 సీట్లు వస్తాయని వెల్లడించింది. ఇతరులు 2-6 స్థానాల్లో గెలిచే అవకాశాలున్నట్టు అంచనా వేసింది. రాష్ట్రంలో మొత్తం 200 నియోజకవర్గాలున్నాయి.

## సంపాదకీయం

# క్రీడారంగానికి ప్రోత్సాహకాలు పెరగాలి !

దేశానికి గర్వకారణం అయినా క్రీడాకరులను వెన్నుతట్టి ప్రోత్సహించడం వల్ల వారిలో మరింత ఉత్తేజం వస్తుంది. వారికి దేశం పట్ల మరింత మక్కువ పెరుగుతుంది. క్రీడ అంటే క్రికెట్ మాత్రమే కాదన్న రీతిలో మన క్రీడా విధానం ముందుకు సాగాలి. క్రికెట్‌కు లభించిన ఆదరణ అన్నిరకాల క్రీడలకు దక్కేలా చేసే బాధ్యత కూడా కేంద్రానిదే. అప్పుడే పతకాలు సాధించాలి..గెలవాలన్న కసి కూడా పెరుగుతుంది. ఇందుకు తగ్గట్లుగా ప్రధాని మోదీ పతక విజేతలను అభినందించారు. ఇది వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపడం సహజం. అలాగే క్రీడల అభివృద్ధికి కూడా ప్రధాని వారితో చర్చించాలి. క్రీడల కోసం మరిన్ని నిధులు వెచ్చించి మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసుకోవాలి. అన్ని రకాల క్రీడల్లో ప్రోత్సాహం దక్కేలా చూడాలి. దేశానికి రికార్డు స్థాయిలో పతకాల పంట పడించిన ఆసియన్ గేమ్స్ కంటింజెంట్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. చరిత్రను సృష్టించారంటూ ప్రశంసలు కురిపించారు. మహిళా అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని శ్లాఘించారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆసియన్ గేమ్స్ టీమ్‌ను మోదీ స్వయంగా కలుసుకుని అభినందించారు. ఆసియా క్రీడల్లో మన నారీశక్తి చూపించిన ప్రతిభను చూసి ఎంతో గర్విస్తున్నట్లు ప్రకటించారు. మీరు సాధించిన విజయాలు ఈదేశంలోని ఆడబిడ్డలను ప్రతిభను చాటుతోందని...ఇండియన్ టీమ్ చూపించిన ప్రతిభాపాటవాలతో దేశంలో పండుగ వాతావరణం నెలకొందని మోదీ అన్నారు. క్రీడాకారుల బృందం చరిత్ర సృష్టించిందని, అథ్లెట్లందరికీ 140 కోట్ల భారతీయుల తరఫున స్వాగతం పలుకుతున్నానని చెప్పడం ద్వారా వారిలో ఆత్మస్థయిర్యం నింపారు. గతంలో కన్నా ఎక్కువ పతకాలతో మనం అత్యుత్తమ ప్రదర్శన చేసినా, చిన్న దేశాలు ఈ క్రీడల్లో చూపిన సామర్థ్యంతో పోలిస్తే భారత ఇంకా వెనుకంజలో ఉందనే చెప్పుకోవాలి. మెరికల్లాంటి అథ్లెట్లను గుర్తించి శిక్షణ ఇచ్చేందుకు టార్గెట్ ఒలింపిక్ పోడియం లాంటి పథకాలు మన దేశంలో ఉన్నాయి. అయితే, ఆ పథకాలు ఎంతమందికి ఉపయోగపడుతున్నాయన్నది ముఖ్యం. ఏదో ఒక క్రీడా సందర్భాన్ని పురస్కరించుకొని క్రీడాకారులకు శిక్షణ, సదుపాయాలను కల్పించడం కాకుండా దీన్ని నిరంతర పక్రియగా కొనసాగించాలి. మరో ఏడాదిలో పారిస్ నగరం వేదికగా ఒలింపిక్స్ జరగబోతున్నాయి. ఇప్పుడు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని పారిస్ విశ్వక్రీడా ప్రాంగణంలో మరిన్ని అద్భుతాలు సృష్టించాలి. అందుకు ప్రభుత్వ ప్రోత్సాహం కూడా పెరగాలి. క్రీడల్లో అడుగుపెట్టే ప్రతి భారతీయుడికి భరోసా దక్కాలి. అప్పుడే చైనాలాగా మన క్రీడాకారులు కూడా అద్భుతంగా రాణిస్తారని గుర్తించాలి. క్రీడాకారుల కఠోర శ్రమ, సాధించిన విజయాలతో దేశంలో పండుగ వాతావరణం ఏర్పడింది.మన దేశంలో ప్రతిభకు కొరత లేదని, కానీ కొన్ని ప్రతికూలతల కారణంగా క్రీడాకారుల ప్రతిభను మెడల్స్‌గా మార్చుకోలే కపోతున్నాం. ఆసియా క్రీడల్లో భారత టీమ్ 100కు పైగా మెడల్స్ సాధించుకుంది. 28 స్వర్ణ, 38 రజిత, 41 కాంస్య పతకాలు సాధించింది. స్క్వాష్‌లో రెండు స్వర్ణ పతాకలతో సహా ఐదు మెడల్స్ సాధించింది. బ్యాడ్మింటన్‌లో మెన్స్ డబుల్స్‌తో స్వర్ణ పతకంతో సహా మూడు మెడల్స్ సాధించింది. చైనా వేదికగా పక్షం రోజుల పాటు సాగిన ఆసియా క్రీడల యుద్ధానికి తెరపడింది. నలభై దేశాల నుంచి దాదాపు 12వేల మంది అథ్లెట్లు బరిలోకి దిగిన ఈ క్రీడామహోత్సవం భారత్‌కు తీపిగురుతును మిగిల్చింది. కొవిడ్ కారణంగా ఏడాది ఆలస్యంగా మొదలైనా, ఆతిథ్యం విషయంలో చైనా ఎక్కడా రాజీపడ లేదు. ఆరంభోత్స వాలను, ముగింపు వేడుకలను కూడా ఎంతో ఘనంగా నిర్వహించింది. అలాగే, ఎప్పటి లాగే ఈ క్రీడల్లోనూ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. 200 స్వర్ణాలు, 111 రజతాలతో కలిపి మొత్తంగా 382 పతకాలతో చైనా క్రీడాకారులు తమకు తిరుగులేదని నిరూపించారు. 186 పతకాలతో జపాన్, 190 పతకాలతో దక్షిణ కొరియా రెండు, మూడు స్థానాలను ఆక్రమించాయి. అయినా భారత్ కూడా గతంతో పోలిస్తే ఎంతో ప్రతిభను కనబర్చింది. మరిన్ని క్రీడా సదుపాయాలు, ప్రోత్సాహం దక్కితే మరింతగా రాణించడం ఖాయమని మన క్రీడాకారులు నిరూపిం చారు. ఈసారి భారత క్రీడాకారులు తమ అమోఘమైన ప్రదర్శనతో, గతంలో ఎన్నడూ లేనంతగా 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలతో కలిపి మొత్తంగా 107 పతకాలు కొల్లగొట్టారు. పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచినా, ఆసియా క్రీడల చరిత్రలో ఇది మనకు రికార్డు. నాలుగేళ్ల క్రితం జకార్తలో జరిగిన క్రీడల్లో 70 పతకాలతో ఫర్వాలేదనిపించిన మన ఆటగాళు ఈసారి కనీసం వంద లక్ష్యంతో హాంగ్జౌకు పయనమయ్యారు. చెప్పినదాని కన్నా ఎక్కువే సాధించారు. ఇది దేశ క్రీడారంగంలో అద్భుత పురోగమ నంగా చూడాల్సిందే. చైనాలో కరోనా పరిస్థితుల దృష్ట్యా ఏడాది ఆలస్యంగా టోర్నమెంట్ జరిగినందున, ఆ సమయాన్ని మన క్రీడాకారులందరూ చక్కగా వినియోగించు కున్నారు. పట్టుదలగా శ్రమించి, ఫలితాన్ని రాబట్టారు. దాదాపు పోటీపడ్డ ప్రతి క్రీడాంశంలోనూ విజయాన్ని అందిపుచ్చుకున్నారు. ప్రధానంగా షూటింగ్‌లో 29, అథ్లెటిక్స్ ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో 22 పతకాలు చేజిక్కించు కున్నారు. ఒలింపిక్, ప్రపంచ చాంపియన్ అయిన జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా బంగారాన్ని ఒడిసి పట్టుకోగా, కిషోర్‌కుమార్ ప్రతిభతో జావెలిన్ త్రోలో రజతం కూడా మనకే దక్కడం సంతోషకర పరిణామం. బ్యాడ్మింటన్ రాణి పీవీ సింధు, కుస్తీ వీరుడు బజ్‌రంగ్ పూనియా పతకం లేకుండా వెనుదిరగడం, బాక్సింగ్ లో రెండుసార్లు ప్రపంచ విజేతగా నిలిచిన తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్ ఫైనల్‌దాకా వెళ్లలేకపోవడం ఒకింత నిరాశపరిచే అంశం. నిఖత్ సెమీఫైనల్లో నే ఓడి కంచు పతకానికి పరిమితమైంది. అయినా, పోటీల్లో తెలుగు క్రీడాకారులు స్వర్ణకాంతులు వెదజల్లడం సంతోషించదగ్గ పరిణామం. ఆర్చర్ జ్యోతి సురేఖ వ్యక్తిగత, టీమ్, మిక్స్‌డ్ విభాగాల్లో కలిపి మూడు స్వర్ణాలతో కొత్త చరిత్రను లిఖిస్తే, యువ షూటర్ ఇషా సింగ్ ఓ స్వర్ణం, మూడు వెండి పతకాలతో అబ్బురపరిచింది. టెన్నిస్ డబుల్స్‌లో సాకేత్ మైనేని, చెస్ టీమ్ ఈవెంట్లలో హంపి, హారిక, హరికృష్ణ, అర్జున్ రజతాలు అందుకున్నారు. సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టితో కలిసి డబుల్స్‌లో విజేతగా అవతరించడం భారత బ్యాడ్మింటన్‌లో మరపురాని ఘట్టం. ఈ విభాగంలో భారత్‌కు స్వర్ణం దక్కడం ఇదే మొదటి సారి. జ్యోతి ఎర్రాజి 110 మీటర్ల హర్డిల్స్‌లో రజతం, నందిని అగసర ఏడు ఈవెంట్ల సమాహారమైన హెప్టా–టాథ్లాన్‌లో కాంస్యం సాధించడంతో యావత భారతావని మురిసి పోయింది. పేద కుటుంబాలలో జన్మించిన ఈ విజేతలు పట్టుదలగా పోరాడుతూ అంతర్జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన వైనం స్ఫూర్తి మంతం. ఒకప్పుడు పొలాల్లో పరుగులు తీసిన పారుల్ చౌదరి, పాలు అమ్మిన నాన్న కష్టార్జితానికి ప్రతిఫలం గా బరిలోకి దిగిన ఆర్చర్ అంకిత భకత్, నాన్న కల నెరవేర్చడం కోసం అథ్లెటిక్స్‌లో అడుగుపెట్టిన కేరళ అథ్లెట్ ఆన్సీ, అమ్మగా మారినా ఆటలో ఏ మాత్రం సత్తా తగ్గని దీపికా పల్లికల్, సీమా పూనియా.. ఇలా ఈ ఆసియాడ్‌లో పోటీపడి పతకాలు సాధించిన ఒక్కొక్కరిది ఒక్కో స్ఫూర్తిగాథ. వీరందరికి మనమంతా అభినందనలు తెలపాల్సిందే.

## ప్రతి జీవిలోనూ పరమాత్మను చూడాలి (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,అక్టోబర్11(శ్రీచక్ర) :**

ప్రతి జీవిలోనూ పరమాత్మను చూడాలి. మన భారతీయ సంస్కృతీ చెప్పేది ఇదే. ప్రతి రాయి, రప్ప, చెట్టు, పుట్ట... అన్నింటినీ దైవంగా భావించి కొలిచే సంస్కృతి మనది. దీనిలోని పరమార్థం– మన మనుగడకు అనునిత్యం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్న ప్రకృతిని దైవస్వరూపంగా భావించడం. ప్రహ్లాదుడు దానవేంద్రుడైన తన తండ్రికి స్తంభంలో హరిని చూపించాడు. 'చదివించిరి నను గురువులు... చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులు జదివినవి గలవు పెక్కులు... చదువుల్లో మర్మమెల్ల జదివితి తండ్రీ...' అంటూ ప్రహ్లాదుడు పిన్న వయసులో విద్యల రహస్యం పరమాత్మణ్ని గుర్తించడమేననే సత్యాన్ని బోధించి భగవత్ సాక్షాత్కారం పొందాడు. ఈ బాటలో పయనిస్తూ వివేకి అయిన మానవుడు కేవలం అన్నీ. తెలుసుకున్న జ్ఞానిగానే మిగిలిపోకుండా పారమార్థిక చింతన పెంచుకుంటూ భగవద్విషయాలను ఊరికే విని లేదా చదివి వదిలేయకుండా ఆచరణలోకి తెచ్చిననాడు మాత్రమే జ్ఞాని కాగలడు. జ్ఞానాన్ని ఒక మార్గంగా మలచుకుని జ్ఞేత అయిననాడు పరమాత్ముడి సన్నిధి చేరడం సుగమ సాధ్యం.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

- మద్దతు ధరలు దక్కేలా చర్యలు
- ధాన్యంతో పాటు చిరుధాన్యాల కొనుగోళ్లు
- పాడిలో మహిళారైతులకు చేయూత
- అధికారులతో సమీక్షలో సీఎం జగన్ ఆదేశాలు

**అమరావతి,అక్టోబర్11(శ్రీచక్ర) :**

ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా, మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్దతు ధర ఇవ్వడంతో పాటు, జీఎల్టీ రూపంలో క్వింటాలుకు సుమారు రూ.250లపైనే అదనంగా రైతులకు లభిస్తోందన్నారు.ఇలాంటి విప్లవాత్మక నిర్ణయాలతో రైతులకు మేలు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు మేలుజరిగేలా చూడాలన్నారు. ఎప్పటిలానే మిల్లర్లు, మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా నివారించాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఎట్టిపరిస్థితుల్లోనూ రైతులు మిల్లర్లను ఆశ్రయించాల్సిన అవసరం రాకూడదన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలతో పాటు పౌర సరఫరాల శాఖలపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్రంలో పంటల సాగు, తాజా పరిస్థితులను సీఎంకు అధికారులు వివరించారు. జూన్ నుంచి సెప్టెంబరు వరకూ దాదాపుగా సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. అయినా జూన్, ఆగస్టు నెలల్లో వర్షాలు లేకపోవడంతో పంటల సాగుపై ప్రభావం, దీనివల్ల 73 శాతం మేర సాగు, దాదాపు 10 లక్షల ఎకరాల్లో ముందస్తు రబీ పంటలు వేసే అవకాశం ఉందని సీఎం అధికారులు చెప్పారు. శెనగ సహా ఇతర విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నామని, రబీలో సాగుచేసే శెనగ విత్తనాలపై సబ్సిడీని 25 శాతం నుంచి 40శాతంకు పెంచామని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం విత్తనాల పంపిణీ చురుగ్గా సాగుతోందని, సుమారు 1 లక్ష క్వింటాళ్ల శెనగ విత్తనాలు సిద్ధంచేశామని, ఇందులో ఇప్పటికే 45 వేల క్వింటాళ్ల పంపిణీ చేశామని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. దాదాపు 10 లక్షల ఎకరాల్లో ముందస్తు రబీ పంటలు వేసే అవకాశం ఉందన్న అధికారులు.. శనగ సహా ఇతర విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నామని అధికారులు వెల్లడించారు. రబీలో సాగుచేసే శెనగ విత్తనాలపై సబ్సిడీని 25 నుంచి 40శాతంకు పెంచామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం విత్తనాల పంపిణీ చురుగ్గా సాగుతోందని వెల్లడించారు. సుమారు 1 లక్ష క్వింటాళ్ల శెనగ విత్తనాలు సిద్ధంచేశామన్నారు. ఇందులో ఇప్పటికే 45 వేల క్వింటాళ్ల పంపిణీ చేశామని అధికారులు తెలిపారు. ఎరువుల లభ్యతలో ఎలాంటి సమస్యాలేదని స్పష్టంచేసిన అధికారులు. రైతుల అవసరాలకు తగిన విధంగా నిల్వలున్నాయని వెల్లడించారు. ధాన్యంతోపాటు చిరుధాన్యా లనూ కొనుగోలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మిల్లెట్స్ సాగుచేస్తున్న రైతులకు తోడుగా నిలిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏర్పాటు చేస్తున్న యూనిట్లను ఉపయోగించుకుని ఈ మిల్లెట్స్‌ను ప్రాసెస్ చేయాలని సిఎం అన్నారు. ప్రతిఏటా రైతులనుంచి తృణధాన్యాలు కొనుగోలు పెరిగే అవకాశాలున్నందున ఆ మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పీడీఎస్ ద్వారా మిల్లెట్లను ప్రజలకు పంపిణీ చేయాలన్నారు.మిల్లెట్ల వినియోగం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై కరపత్రాలతో అవగాహన కల్పించాలన్నారు. ఈ ఏడాది రెండో విడత రైతు భరోసాకు సిద్ధం కావాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు.వైఎస్ఆర్ రైతు భరోసా కింద ఇప్పటివరకూ రూ.31,005.04 కోట్లు వైయస్.జగన్ ప్రభుత్వం అందించింది. వ్యవసాయ విశ్వవిద్యాలయం, తాడేపల్లిలో డిఆర్ఓజీఓ ఆర్‌టీపీఓ కేంద్రాల్లో ఔత్సాహికులైన వారికి కిసాన్ డ్రోన్లపై శిక్షణ ఇవ్వగా, ఇప్పటివరకూ 422 మందికి శిక్షణ అందించినట్లు అధికారులు తెలిపారు. నవంబర్ మూడోవారం నాటికి నాటికి మండలానికి ఒకరికి చొప్పున శిక్షణ పూర్తవుతుందన్నారు. వీరిద్వారా మిగతా వారికి శిక్షణ ఇప్పించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆర్బీకేల స్థాయిలో భూసార పరీక్షలు చేసే విధంగా అధికారులు అడుగులు ముందుకేయాలని సిఎం అన్నారు. అవసరమైన పరికరాలు ఆర్బీకేల్లో ఉంచేలా చూడాలన్నారు. దీనికోసం అవసరమైన ప్రణాళిక సిద్ధంచేయాలన్నారు. పంట వేసే ముందు భూసార పరీక్షలు జరగాలని, ఆమేరకు సర్టిఫికెట్ ఇచ్చేలా ఉండాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఏ పంటలు వేయాలి? ఏయే రకాల ఎరువులు ఎంత మోతాదులో వేయాలన్న దానిపై రైతులకు పూర్తి వివరాలు అందించేలా ఉండాలన్నారు. చేయూత కింద మహిళలకోసం స్వయం ఉపాధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగాల న్నారు. సుస్థిర జీవనోపాధి మార్గాలు ఏర్పాటుకావాలని, దీనిపై నిరంతరం సమీక్ష జరగాలన్నారు. చేయూతకింద ఇస్తున్న డబ్బుకు అదనంగా బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడం ద్వారా పాడి సహా ఇతర స్వయం ఉపాధి మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. అమూల్ కార్యక్రమం ద్వారా ఇప్పటికే చాలామంది లబ్ధి పొందుతున్నారన్న అధికారులు, దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సిఎం జగన్ అన్నారు. వ్యవసాయమే కాకుండా అనుబంధ రంగాల్లో మహిళలకు స్వయం ఉపాధి మార్గాలు బలోపేతంగా నడవాలన్నారు. పశుగ్రాసం, దాణా కొరతలేకుండా చూసుకోవాలన్న సీఎం, ప్రతి ఆర్బీకేని యూనిట్‌గా తీసుకుని టీఎమ్మార్ ఇచ్చేలా చూడాలన్నారు.

# జగన్‌ను ఓటుతోనే తరిమి కొట్టాలి

- చంద్రబాబును కుట్రలతో జైలుకు పంపారు
- ప్రజలు వైసిపి తీరును గమనిస్తున్నారు
- టిడిపి నేత, మాజీమంత్రి సోమిరెడ్డి

**నెల్లూరు, అక్టోబర్11(శ్రీచక్ర):**



రాష్ట్రానికి పట్టిన 'జగన్' అనే దరిద్రాన్ని ఓటు హక్కుతో తరిమికొట్టా లని టిడిపి నేత, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజలను కోరారు. రాష్ట్రంలో వర్షాల్లేక, పంటలు పండక ప్రజలు వలసలు పోతున్నారని తెలి పారు. ఈ విషయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టడం లేదన్నారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుభూ కబ్జాలు మానుకోవాలని, భూ తగాదా లను సామరస్యంగా పరిష్కరించి కుటుంబాలకు అండగా ఉండాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో టిడిపిదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టారని అన్నారు. ఇది ఎంతోకాలం నిలవదన్నారు. వైసిపి ప్రభుత్వంలో నీరు, నిధులు, నియామ కాలు గాలికి వదిలేశారని విమర్శించారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేదే లేదన్నారు. రాష్ట్రంలో జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తోందని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ అధినేత చంద్రబాబుపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండించారు. ప్రజల నుంచి టిడిపికి వస్తున్న మద్దతును చూసి ఓర్చుకోలేక పోలీసులు తమపై అక్రమ కేసులు బనాయించారన్నారు. తాము శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నా తప్పుడు కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పోలీసులు వైసిపి వారికి ఒకలా, టిడిపి వారికి ఒకలా చట్టాన్ని అమలు చేయడం దుర్మార్గంగా ఉందన్నారు. అక్రమ కేసులు, కక్షసాధింపుల ద్వారా జగన్మోహన్‌రెడ్డి ఏమీ సాధించలేరన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. త్వరలోనే వీరికి గుణపాఠం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాక్షసానందం పొందేందుకే టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించారని ఆరోపించారు. ప్రభుత్వం చేస్తున్న కుటిల రాజకీయాలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కుట్రలతోనే చంద్రబాబునాయుడును జైల్లో పెట్టారని తెలిపారు. ప్రజల్లో చంద్రబాబు అక్రమ అరెస్టుపై తీవ్రమైన సానుభూతి వ్యక్తమవుతోందన్నారు. నెల రోజుల నుంచి చంద్రబాబు అక్రమ అరెస్టుతో రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు, ఆందోళన చేపడుతుంటే దానిని నియంత్రించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 30 యాక్టు, 144 సెక్షన్‌లు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా జనసేన మద్దతుతో టీడీపీకి 150 నుంచి 160 సీట్లు వస్తాయని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు, టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే కార్యక్రమాలు తెలియజేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసున్న కుటిల రాజకీయాలను తిప్పికొడతామన్నారు. చంద్రబాబు సీఎం కావాలన్నదే లక్ష్యంగా టీడీపీ శ్రేణులందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టు అయినప్పుడు తాను లండన్‌లో ఉన్నానని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు ముఖ్యమంత్రి లండన్ వెళ్లిందే కుట్రలు చేసేందుకన్నారు. సంబధం లేని కేసుల్లో చంద్రబాబును ఇరికించారని అన్నారు. టీడీపీతో జనసేన కలిస్తే వైసీపీకి ఎందుకు భయం పట్టుకుందని ప్రశ్నించారు. టీడీపీని జనసేన, బీజేపీ మోస్తున్నాయని చెప్పడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయని చెప్పారు. వైసీపీని త్వరలో గద్దె దించడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని చెప్పారు.

# చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ నేతల తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)

ఇద్దరు నిందితులు విదేశాలకు పారిపోయారన్నారు. ఈ కుంభకోణంలో పాత్రధారి, లబ్ధిదారు చంద్రబాబే అన్నారు. నేరం జరగలేదని చంద్రబాబు నిరూపించగలరా? అని ప్రశ్నించారు. రూ.300 కోట్లకు పైగా ప్రజాధనాన్ని టీడీపీ అధినేత దుర్వినియోగం చేశారన్నారు. ఊరు, పేరు లేకుండా అగ్రిమెంట్ తయారు చేసుకున్నారన్నారు. స్కిల్ కేసును విచారణ చేయాలని భావించిన సీఐడీ ఆ దిశగా విచారించిందన్నారు. కోర్టు కూడా చంద్రబాబు తప్పు చేశారని భావించి జ్యూడిషియల్ రిమాండ్ విధించిందన్నారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు, టీడీపీ నేతలు, చంద్రబాబు లాయర్లు నెల రోజులుగా క్వాష్ మీదనే మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు తెలిసిన ఏకైక విద్య విచారణకు రాకుండా కప్పేయడమే అన్నారు. ప్రతి కేసులో ఏదో టెక్నికల్ కారణంతో కేసును నిలిపివేస్తున్నారన్నారు. ఎవరు తప్పు చేసినా తప్పించుకునే ప్రయత్నం చేస్తారన్నారు. ఈ కేసుకు సంబంధించి చంద్రబాబు మాజీ సీఎం అని, పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారని, రెండెకరాల నుంచి రెండు లక్షల కోట్లకు ఎదిగారని, అలాంటి వ్యక్తి ఎందులోనూ దొరకలేదని, కానీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అడ్డంగా దొరికారని వ్యాఖ్యానించారు. కోర్టుకూడా నమ్మే చంద్రబాబును జైలుకు పంపించింది. వాళ్ల లాయర్లు కూడా ఒకే పాయింట్ మీద వాదిస్తున్నారని విమర్శించారు. లేని ప్రాజెక్టులు ఉన్నట్లు చూపించి ప్రజాధనం దోచేశారు. సాక్షులను చంద్రబాబు దేశాలను దాటించగలడు. పెండ్యాల శ్రీనివాస్, పార్థసాని ఇద్దరూ రాత్రికి రాత్రే దేశం వదిలి పారిపోయారు. ఐటీశాఖకు చంద్రబాబు పరిధులు చెబుతున్నారు. చంద్రబాబు దోచుకున్నారని జనం కూడా నిర్ధారణకొచ్చారు. పురంధేశ్వరి ఏపీ బీజేపీ చీఫ్‌గా కాకుండా, ఏపీ టీడీపీ అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. లోకేష్ ఢిల్లీకి ఎందుకు వెళుతున్నాడో అర్థం కావడం లేదు. అమరావతి అంతా కుట్రనే. అన్ని వ్యవస్థలను మోసం చేశారు. తప్పు చేశారు కాబట్టే టీడీపీ నేతలు మోహం చాటేస్తున్నారు. సొంతపార్టీ నేతలే టీడీపీని పట్టించుకోవడం లేదు. జాకీలు పెట్టి లేపిన టీడీపీ పార్టీ లేవదు. ' అని సజ్జల పేర్కొన్నారు.

# బాలికలు హక్కుల పరిరక్షణ కోసం కృషి

## విజయనగరంలో ర్యాలీలో కేసలి

**విజయనగరం,అక్టోబర్11(శ్రీచక్ర) :**

బాలికలు హక్కుల పరిరక్షణ కోసము నిరంతరం గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కృషి చేస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు. అధికారులు, అనధికారులు,ప్రజా ప్రతినిదులు, స్వచ్ఛంద సంస్థలు, బాలలతో బాలలు కోసం పనిచేసే సంస్థలు, సంఘాలు మొదలగు అందరి సూచనలు సలహాలు సమన్వయం, భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. వారికోసం ప్రత్యేకంగా రూపొందింబడిన చట్టాలను పథకాలను పర్యవేక్షిస్తూ అమలు చేయడం జరుగు తుందని తెలిపారు. అంతర్జాతీయ బాలికా దినోత్స వం సందర్భంగా అప్పారావు అధ్యక్షతన జిల్లా మహి ళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయనగరం లో అన్ని శాఖల సమన్వయంతో ర్యాలీ,మానవ హారం కార్యక్రమం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వారు ముఖ్యం గా బాలికలుకు పూర్తి స్థాయిలో విద్యను మరియు ఆరోగ్యాని ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తుందని తద్వారా బాలికలు అందరూ తమ ఉన్నత లక్ష్యాలను శిఖరాలును చేరుకుంటారని తెలి పారు.సమాజంలో బాలికలును అన్ని రంగాలలో భాగస్వామ్యం చేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.బాలికలు అపరిచిత వ్యక్తులతో పరిచ యం చేసుకోకూడదని,సామజిక మాధ్యమా లుకు, మొబైల్ ఫోన్లు కు దూరంగా ఉండాలని వారు ఏర్పరచుకొన్న లక్ష్యాలను సాధించడానికి నిరంతరం కృషి చేయాలని ,నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు.తల్లి దండ్రులు బాలికలు తో నిరంతరం చర్చిస్తూ ఉండాలని వారి బంగారు భవిష్యత్తుకు పూల బాటలు వేయాలని సూచించారు. రాష్ట్రములో బాలికలు అందరి భద్రతకు, రక్షణకు బరోసా కల్పించడానికి పూర్తి సహాయ సహకారాలు అందించి రాష్టాన్ని బాలల స్నేహ పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ మీడియట్ బోర్డ్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆదినారాయణ మజ్జి జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు,మహిళా పోలీస్ సిబ్బంది,విద్యార్ధులు పాల్గొన్నారు.

# మహిళకు అత్యంత క్లిష్టమైన విపుల్స్ ప్రొసీజర్

క్లోమం, పేగు, కాలేయం, ఉదరం కలిసేచోట క్యాన్సర్ గడ్డ

7 గంటల పాటు సంక్లిష్టమైన శస్త్రచికిత్స

ఆరోగ్యశ్రీలో పూర్తి ఉచితంగా సేవలు

**కర్నూలు, అక్టోబర్ 11 (శ్రీచక్ర)**

కామెర్లు అనుకుంటే అదికాస్తా క్యాన్సర్ కావడం, అది కూడా చాలా సంక్లిష్టమైన ప్రదేశంలో ఉండటంతో తీవ్రంగా బాధపడుతున్న ఓ మహిళకు కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఆమెకు వచ్చిన సమస్య, అందించిన చికిత్స తదితర వివరాలను కిమ్స్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ జానకిరామ్ తెలిపారు."నంద్యాల జిల్లా రుద్రవరం మండలానికి చెందిన లక్ష్మీదేవి అనే 43 ఏళ్ల మహిళకు కామెర్లు తీవ్రస్థాయిలో వచ్చాయి. రక్తంలో బైలురూబిన్ సాధారణంగా 1 ఎంజీ/డీఎల్ ఉంటుంది. ఆమెకు ఏకంగా 18 ఎంజీ/డీఎల్ స్థాయికి చేరుకుంది. తొలుత నంద్యాలలోని ఆస్పత్రులలో చూపించి, అక్కడ నయం కాకపోవడంతో కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ముందుగా కామెర్లు తగ్గించేందుకు ఎండోస్కొపీ చేసి స్టెంట్ వేసి, తగిన మందులు ఇచ్చాము. నెల రోజుల్లో కామెర్లు మొత్తం తగ్గి సాధారణ స్థితికి చేరుకున్నారు. అప్పటికే పరీక్షలు చేయడంతో ఆమెకు లోపల ఒక కణితి ఉన్న విషయాన్ని గుర్తించాము. కాలేయం, క్లోమం, పేగులు.. ఈ మూడింటి నుంచి వచ్చే పైపులు కలిసే ఒక జంక్షన్ లాంటి ప్రదేశంలో ఆమెకు కణితి ఉంది. దాంతో ఆమెకు విపుల్స్ ప్రొసీజర్ ద్వారా మాత్రమే నయం చేయగలమని నిర్ణయించి, ఆ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఇందులో భాగంగా క్లోమాన్ని దాదాపు 40 శాతం వరకు కత్తిరించి తీసేశాం. దాంతోపాటు కాలేయం నుంచి వచ్చే పైపు, ఉదరం నుంచి వచ్చే పేగు, పైకి వచ్చే పేగు.. వీటన్నింటినీ కత్తిరించాల్సి వచ్చింది. చిన్న పేగులో 15 సెంటీమీటర్లు తీసేశాం. కింద ఉన్న చిన్నపేగును పైకి తీసుకొచ్చి, క్లోమానికి కలిపి కుట్టాం. కాలేయం నుంచి వచ్చేపైపు, ఉదరం.. ఇలా మూడుచోట్ల కుట్లు వేయాల్సి వచ్చింది. దీనివల్ల ఇప్పుడు శస్త్రచికిత్స తర్వాత క్లోమరసం, కాలేయం నుంచి వచ్చే స్రావాలు నేరుగా పేగుల్లోకి వెళ్తాయి. మనం తిన్న ఆహారం దీనివల్ల సర్వసాధారణంగానే అరుగుతుంది. ఈ మూడింటిలో క్లోమానికి కుట్లు వేయడం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. అది చాలా సున్నితంగా ఉంటుంది. దాన్ని కుట్టేటప్పుడు చాలా నేర్పరితనంతో చేయాలి. దానికి రంధ్రం పడకూడదు. పడితే, క్లోమరసం బయటకు వస్తుంది. క్లోమరసం అనేది మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఉపయోగపడుతుంది. అది నేరుగా పేగుల్లోకి వెళ్తే ఎలాంటి ప్రమాదం ఉండదు. అదే లీకేజి వల్ల బయటకు వస్తే, చుట్టుపక్కల ఉన్న రక్తనాళాలు, పేగులు, కాలేయం లాంటి భాగాలను తినేస్తుంది. అందుకే క్లోమానికి సంబంధించిన శస్త్రచికిత్సలు అత్యంత జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. మొత్తం



శస్త్రచికిత్సకు 7 గంటలు పట్టింది. ఐదురోజులు ఐసీయూలో ఉంచి పరిశీలించిన తర్వాత మరో ఐదు రోజులు వార్డులో ఉంచి.. ఆమెకు జీవక్రియలన్నీ సాధారణంగానే జరుగుతున్నట్లు నిర్ధారించిన తర్వాత డిశ్చార్జి చేశాం. ఇంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సకు హైదరాబాద్ లాంటి పెద్ద నగరాల్లో అయితే దాదాపు రూ.5 లక్షల వరకు అవుతుంది. కానీ ఇక్కడ ఆరోగ్యశ్రీలో ఉచితంగానే చికిత్స అందించాం. తొలగించిన భాగాలను బయాప్సీకి పంపగా, ఆమెకు కేన్సర్ అన్న విషయం ఖరారైంది. దాంతో ఇప్పుడు ఆమెను కీమోథెరపీ కోసం పంపించాం అని డాక్టర్ జానకిరామ్ వివరించారు. లక్ష్మీదేవి గత కొంతకాలంగా బాగా ఇబ్బంది పడుతున్నారని, తొలుత కామెర్లు మాత్రమే అనుకుంటే అది చాలా తీవ్రమైన సమస్యగా తేలిందని ఆమె కుటుంబసభ్యులు చెప్పారు. కర్నూలు కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చిన తర్వాతే డాక్టర్ ఆమెకున్న సమస్యేంటో తమకు వివరించి, 7 గంటలపాటు ఆపరేషన్ చేసి ఊరట కల్పించారని తెలిపారు.

# పేదలకు ఉచిత వైద్యం అందిడమే జగన్ లక్ష్యం

**పెద్దకడబూరు, అక్టోబర్ 11 (శ్రీచక్ర) :**

పేదలందరికీ ఉచితంగా వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వైసీపీ నాయకులు మూకిరెడ్డి అన్నారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో గ్రామ సర్పంచులు మూలింటి లక్ష్మి, చిన్న మహాదేవ, ఎంపీటీసీ మహాదేవమ్మ, వైసీపీ నాయకులు మూకిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు వైద్య సిబ్బంది 9 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ ను సందర్శించి వివిధ రకాల వంటకాలను రుచి చూశారు. పోషకాలతో కూడిన పౌష్టికాహారం గర్భిణులు, బాలింతలకు చాలా అవసరమని తెలిపారు. ఈ అవకాశాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మహాదేవ, ఈరన్న, నాగరాజు, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఈఓఆర్డి జనార్ధన్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వీరగోవిందమ్మ , వీఆర్వో సురేష్, శ్రీనివాసులు




వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కుట్టు మిషన్లు పెరటి కోళ్ల యూనిట్లు పంపిణీ

**శ్రీచక్ర మార్కాపురం**

పట్టణంలోని ఎస్సి బిసి కాలనీలో గల డ్వాక్రా బజార్ లో బుధవారం డిఆర్డిఏ వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు పెరటి కోళ్ల , టైలరింగ్ యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి చేసుకునేలా ఆలోచించాలని కోరారు. టైలరింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీతో పాటు మరో ఇద్దరికి ఉపాధి అవకాశం కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంట్లోనే తయారు చేసుకునే ముడి సరుకులను ను తీసుకొని వస్తువులను తయారు చేసుకొని అమ్మడం ద్వారా మీ ఇంటి వద్ద స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అధిక శాతం మహిళల ఖాతాల్లోనే నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో స్వయం సహాయక సంఘాలు 13 శాతం ఎన్ పి ఎ లో ఉండేవని ప్రస్తుతం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ఆదరణతో ఎన్ పి ఏ లో ఉన్న సంఘాల శాతాన్ని 100% తగ్గించుకోవడం జరిగిందని తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో స్వయం సహాయక సంఘాలు స్వయం ఉపాధి చేసుకునేలా ప్రోత్సహించి వారికి అన్ని విధాల అండగా ఉండటం జరిగిందని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం బహుళ జాతి సంస్థ కంపెనీలతో ప్రభుత్వం అనుసంధానం చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా డిఆర్డిఏ పిడి రవికుమార్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ప్రతి గ్రామంలో మహిళలు స్వయం ఉపాధి చేసుకుని మిగిలిన సభ్యులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న



సబ్సిడీ యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, బ్యాంకు లింకేజ్ డి పి ఎం సుబ్బారావు, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచి రెడ్డి, జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, ఎంపీడీవో తోట చందన, మార్కాపురం ఏపిఎం పి రమేష్ బాబు, తర్లుపాడు ఎపిఎం డి పిచ్చయ్య, ఎల్ సి నాగభూషణం , సీసీలు , మనోకుమారి, స్వామి, స్త్రీనిధి మేనేజర్ సులోచన, అకౌంటెంట్ నాగమణి, వివో ఏలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# పర్యావరణ.పరిరక్షణ బోదకునిగా జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత తంగిరాల

**శ్రీచక్ర మార్కాపురం.**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాథ్ కు ప్రభుత్వము నుండి అరుదైన గౌరవం దక్కింది. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉత్తమ అవార్డు పొంది పదవి విరమణ చేసిన వారిసేవలను సేవలను వినియోగించుకునేందుకు నడుం బిగించింది. అందులో భాగంగా రాష్ట్రానికి చెందిన జాతీయ ఉత్తమ అవార్డులు సాధించుకున్న 40 మంది ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర సమగ్ర శిక్షణ కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు అందాయి. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు, అదే సందర్భంలో పర్యావరణాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ... అనే అంశంపై వీరు విద్యార్థులకు దిశా నిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా విద్యతోపాటు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీతలు కృషి చేయనున్నారు. అలాగే వీరు జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగే వివిధ విద్యా సమీక్ష సమావేశాలకు సైతం హాజరై తమ విలువైన సలహాలను సూచనలను అందజేయాల్సి ఉంది. పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు బోధించేందుకు రాష్ట్ర సమగ్ర శిక్షణ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాస్ నుండి అధికారికంగా ఉత్తర్వులు రావడం ఆనందంగా ఉందని జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాథ్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.




# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన టిడిపి నేతలు




**కర్నూలు, అక్టోబర్ 11(శ్రీచక్ర)**

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు కర్నూలు నగరంలోని పాత బస్టాండులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం చంద్రబాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. దేశంలోనే మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. అన్యాయంగా చంద్రబాబును అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు.రాజకీయంగా ఆయనను ఎదుర్కోలేక ఇలాంటి తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలు సరైన విధంగా బుద్ధిచెబుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాగరాజు యాదవ్, మన్సూర్ ఆలీఖాన్, హమీద్, రాజ్యలక్ష్మి, శ్రీధర్, వినోద్ చౌదరి, రాజ్ కుమార్, బొల్లెద్దుల రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించిన రైతులు



**పెద్దకడబూరు, అక్టోబర్ 11 (శ్రీచక్ర) :**

రైతులకు పగటిపూటే 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలంటూ బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామ రైతులు పెద్దకడబూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించారు. విద్యుత్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు లక్ష్మికాంతరెడ్డి మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి విద్యుత్ ను 9 గంటలు ఇవ్వకుండా 4 గంటలు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు, అది కూడా రాత్రి సమయంలో ఇస్తున్నారని విమర్శించారు. కరెంటు కోతతో పంటలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో విషపురుగులు తిరుగుతూ ఉంటాయని తెలిపారు. కావున అధికారులు స్పందించి కరెంటు రాత్రి వేళలో వద్దని పగటిపూటే 9 గంటలు విద్యుత్ ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు అయ్యప్ప, మధుసూదన్ రెడ్డి, ఈరన్న, ఎర్రిస్వామి, నర్సింహులు, హంపేష్, వీరేష్, ఖాజా, నరసప్ప, రాజు, రాముడు, దేవేంద్ర, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

**పెద్దకడబూరు, అక్టోబర్ 11 (శ్రీచక్ర) :**

సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వ సిబ్బందికి అవగాహన అవసరం అని జిల్లా ఆర్టీఐ కార్యకర్త బొగ్గుల తిక్కన్న అన్నారు. బుధవారం పెద్దకడబూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ఏర్పడి 18 సంవత్సరాలు పూర్తి అయినా ఇంతవరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బందికి చట్టం పట్ల కనీస అవగాహన లేకపోవడం అత్యంత విచారకరమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు చట్టంపై అవగాహన కలిగిన రోజునే చట్టం సమర్థవంతంగా అమలవుతుందని, అందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం అనేది ఉండబట్టే కొంతలో కొంతైన ప్రభుత్వ అధికారులు సక్రమంగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు దీనిపై అవగాహన కల్పించడం లేదని, అధికారులు అప్రమత్తం కావాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఈ చట్టం సక్రమంగా అమలు అయ్యేందుకు ప్రభుత్వ సిబ్బందికి పూర్తిగా అవగాహన, శిక్షణ కార్యక్రమాలను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# నియోజకవర్గ ఆల్ పార్టీ సమావేశం నిర్వహించిన సబ్ కలెక్టర్

**శ్రీచక్ర మార్కాపురం**




ఈరోజు మార్కాపురం నియోజకవర్గ ఆర్.వో సబ్ సబ్ కలెక్టర్ సేదు మాధవన్ అధ్యక్షతన ఆల్ పార్టీస్ మీటింగ్ జరిగినది . ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల ఓటర్ నమోదు గురించి మరియు పోలింగ్ కేంద్రాల గురించి సబ్ కలెక్టర్ సేదు మాధవన్ వివరించడం జరిగింది. ఈ మీటింగ్ కి వైఎస్ఆర్సిపి పార్టీ తరపున మార్కాపురం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ మరియు మార్కాపురం పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ మార్కాపురం పట్టణ జె సి ఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో సాయి బాలాజీ విద్యార్థిని

**శ్రీచక్ర మార్కాపురం**




ఆంధ్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్.జి.ఎఫ్ చెస్ క్రీడలలో మంగళవారం ఒంగోలులోని ఓరియంటల్ హై స్కూల్ నందు జరిగిన జిల్లాస్థాయి చెస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం లోని స్థానిక సాయి బాలాజీ విద్యార్థిని బి. శ్రీవల్లి ని ఇంతటి ఘనత సాధించినందుకు పాఠశాల కరస్పాండెంట్ పి.ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్ మస్తాన్ వలి,పి.ఇ.టి లు ఎస్.డి నాగూర్ వలి,ఆర్ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు అభినందించారు.

# దేశానికె ఆదర్శంగా జగనన్న ఆరోగ్య సురక్ష

ఎంపీపీ గంగవరపు లక్ష్మి శ్రీనివాసులు నాయుడు

**శ్రీ చక్ర మర్రిపాడు**




దేశానికె ఆదర్శంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిలుస్తుందని ఎంపీపీ గంగవరపు లక్ష్మి శ్రీనివాస్లు నాయుడు అన్నారు. బుధవారం నాడు మండలంలోని నందవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నాగమణి, ఎంపీపీ గంగవరపు లక్ష్మి శ్రీనివాస్ నాయుడు, మండల కన్వీనర్ బోర్ర సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ కోనంకి. శ్రీనివాసలు నాయుడు, భీమవరం సొసైటీ అధ్యక్షులు మాధవరెడ్డి, నందవరం సర్పంచ్ గాలిపోయిన చిన్నక్క, ఎంపీపీ లక్ష్మి ప్రసాద్ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యా వివరాలను నమోదుచేసి, అవసరమైన వారికి వైద్యం అందించడమేఅద్భుత కార్యక్రమ లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇంటి వద్దకే వైద్యాన్ని అందించేందుకు ఈ వినుతన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారనితెలిపారు . ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఇప్పటికే వైద్యాన్ని ప్రజల వద్దకు చేర్చిన ముఖ్యమంత్రి ఆరోగ్య సురక్ష ద్వారా స్పెషలిస్ట్ సేవలను సైతం గ్రామాల్లోకి తెచ్చారని అన్నారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ,108ద్వారా పేద ప్రజలకు వైద్యాలు అందిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దానిని చేరువ చేర్చారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వార వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసి. ఇంకా మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆస్పత్రిలకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్,వైసిపి నాయకులు ఒంటెద్.కృష్ణారెడ్డి, షేక్ ఖాదర్ బాషా, ప్రసాద్ గౌడ్, సచివాలయం సిబ్బంది, హెల్త్ క్లినిక్ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాయే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

చింతలపాలెంలో రూ 2 కోట్లతో జరిగే విద్యుత్ ఆధునీకరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పట్టణంలో నాల్గు ప్రాంతాల్లో రూ 4 కోట్లతో ఆధునీకరణ పనులు

**శ్రీచక్ర కనిగిరి**

గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన , నిరంతరం త్రీఫెస్ విద్యుత్ సరఫరాకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని చింతలపాలెంలో రూ 2 కోట్లతో చేపట్టనున్న విద్యుత్ ఆధునీకరణ పనులను బుధవారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం, కాశిరెడ్డి కాలనీ, కాశీపురం, చింతలపాలెం పరిధిలోని వార్డుల్లో గ్రామాల్లో సుమారు రూ 4 కోట్లతో ఆధునీకరణ పనులకు శ్రీకారం జరిగినట్లు తెలిపారు. నూతన విద్యుత్ పోల్స్ ఏర్పాటు, నాణ్యమైన విద్యుత్ తీగలు, త్రీఫేస్ లైన్, 100 కేవీ ట్రాన్స్‌ఫారంల ఏర్పాటు ఇలా అనేక రకాల విద్యుత్ ఆధునీకరణ పనులు జరుగుతాయన్నారు. నియోజకవర్గంలో రూ 5 కోట్లతో రెండు సబ్ స్టేషన్లు (కనిగిరి అర్బన్ కాలనీ, హెచ్ఎంపాడు మండలం గాయంవారిపల్లిలో) పూర్తయ్యాయని, మరో రెండు( కనిగిరి, మోపాడు) సబ్‌స్టేషన్ల పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. విద్యుత్ ఎస్ఈ కేవీజీ సత్యన్నారాయణ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆర్‌డీఎస్ఎస్ స్కిం కింద రూ 844 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో త్రీఫేజ్ సరఫరా, విద్యుత్ ఆధునీకరణ పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. రూ 38 కోట్లతో 5వేల జనాభ కంటే అధికంగా ఉన్న గ్రామాల్లో తొలి విడత పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి పెరుగు మురళీ కృష్ణా, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, తమ్మినేని సుజాత, నల్లబాల



రత్తమ్మ, వాసవీ సత్రసముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు దేవరాజ్, పెన్నా నాగమ్మ, రామనబోయిన ప్రశాంతి, నక్కా ఉమాదేవి, సోసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, పాపసాని కృష్ణారెడ్డి, ఎంఎస్ శ్రీను, మూలె యోగిరెడ్డి, చంద్రమౌళి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, మీరావలి, విద్యుత్ ఈఈలు కట్టా వెంకటేశ్వరరావు, ఎం హరిబాబు, డీఈఈ ఆర్ ఉమాకాంత్, ఏఈలు వీ పవన్ కుమార్, ఎస్కే రసూల్, సీహెచ్ రాజేష్, వై వెంకటయ్య, జేసీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఎంఎస్ శ్రీనివాసులరెడ్డి, నక్కా రామకృష్ణా, దాసరి మురళీ, తిరుపతయ్య, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, చింతంశ్రీను, ఖాజా, నాగూర్‌బీ, మన్సూర్, కొలగాని సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, జీ దనుంజయ్, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

బాలిక రక్షణ, పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత.
చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

**శ్రీచక్ర, కనిగిరి**

కనిగిరి మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు బుధవారం ప్రకాశం జిల్లా ఎస్ బి సి సి సెల్,ఐసిడిఎస్ సహకారంతో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్,సార్డ్స్ సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ జి. లీలావతి అధ్యక్షతన బాలికలకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ యుక్తవయస్సులో ఉన్న బాలికలు వారి క్లిష్టమైన నిర్మాణ సంవత్సరాల్లో మరియు వారు స్త్రీలుగా పరిపక్వం చెందుతున్నప్పుడు సురక్షితమైన, విద్యావంతులైన మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని కలిగి ఉండాలని అన్నారు.బాలిక రక్షణ, పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని అన్నారు సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.బాలికలు, కిషోర్ బాలికలు పోషక విలువల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు విద్యా హక్కు చట్టం,బాల్య వివాహాల వల్ల నష్టాలు,లింగ వివక్షత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా బాల వివాహ నిషేధ చట్టం 2006 ఫోక్సో చట్టం 2012, బాలల న్యాయ పోషణ రక్షణ చట్టం 2015, బాలికలపై లైంగిక వేధింపులు,బాలికల అక్రమ రవాణా వంటి అంశాలపై,బాలల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్లు 100,121,1098, పై బాలికలకు అర్థమయ్యే రీతిలో వివరించారు.ఈ



కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుమతి, ధనలక్ష్మి,నాగమల్లేశ్వరి,ఎస్ బి సి సి సెల్ జిల్లా సభ్యులు గుడ్ హెల్ప్ రమేష్ బాబు, కెరీర్ గైడెన్స్ మెంటర్ సి. హెచ్ నాగేంద్ర, సార్డ్స్ కనిగిరి మండలం కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలోమి, హెచ్ఎంపాడు మండల కమ్యూనిటీ సోషల్ వర్కర్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పై గ్రామసభ

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయంలో స్థానిక వైసీపీ నాయకులు మేడిద వెంకటేశ్వర్లు మరియు రసూల్ ఆధ్వర్యంలో మండల ఉపాధి హామీ ఈసీ హజరత్ నేతృత్వంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం వార్షిక సంవత్సరం మొదటి గ్రామ సభలో రాబోయే సంవత్సరం కాలంలో చేపట్టవలసిన ఉపాధి హామీ పనులను గుర్తించుటకు ఈ గ్రామసభ నిర్వహిస్తుంటాము. ముఖ్యంగా గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు అవసరమైనటువంటి పనులు గుర్తించి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు అందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవెన్యూ ప్లాంటేషన్, హార్టికల్చర్ ద్వారా మొక్కల పెంపకం, తదితర పనులు గుర్తించి గుర్తించి స్థానిక గ్రామ సర్పంచ్ ఆమోదం తీసుకొని ప్రతిపాదనలు ఉన్నత అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా అనుమతి పొందిన పనులను ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడం జరుగుతుంది



అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని మండల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పీహెచ్ సి వైద్య సిబ్బంది సుశీలమ్మ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో కుటుంబంలో ఆడపిల్ల పుట్టిందంటే ఆ ఇంటికి మహాలక్ష్మి పుట్టిందని ఇంటిల్లపాది సంతోషంగా ఉండే రోజులు వచ్చాయని తెలిపారు. అలాగే నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని అన్నారు. గతంలో బాలికలు అంటే చిన్న చూపు ఉండేదని కానీ నేడు ఆ కుటుంబానికి వెలుగునిస్తుందని అన్నారు. ఇలాగే భవిష్యత్తులో బాలికలను విద్యాభ్యాసం లోను, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లోనూ అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సీఐ గిరిబాబు ను సత్కరించిన మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు ను వరికుంటపాడు మండలంలోని పోలీస్ స్టేషన్ నందు మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు శాలువాతో సత్కరించి పూలమాలతో సన్మానించారు. అనంతరం మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు మాట్లాడుతూ ఉదయగిరి సర్కిల్ పరిధిలోని సీతారాంపురం ఉదయగిరి దుత్తలూరు వరికుంటపాడు మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తనదైన శైలిలో పరిష్కరించడంతో సర్కిల్ పరిధిలోని ప్రజల మన్నలు పొందటమే కాకుండా సర్కిల్ పరిధిలోని కేసులను చాకచక్యంగా పరిష్కరిస్తున్నారని అన్నారు. విధులు నిర్వహణలో అంకితభావంతో కృషి చేస్తూ బాధితులకు అండగా నిలుస్తూ న్యాయం చేకూరుస్తూ, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతూ శాంతి భద్రతలను కంటికి రెప్పలా కాపాడుతూ విధులు నిర్వహించడంతో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం తీసుకున్న సందర్భంగా ఆయనను సత్కరించడం జరిగిందని తెలిపారు. ఇలాగే ఉదయగిరి సర్కిల్ పరిధిలోని ప్రజలకు మరిన్ని సేవలు అందించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు.



# చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి : స్వగ్రామంలో పర్యటించిన విజయసాయి రెడ్డి

**శ్రీచక్ర ముత్తుకూరు**

తాళ్లపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్వగ్రామమైన నెల్లూరుజిల్లా ముత్తుకూరు మండలం, తాళ్లపూడి గ్రామంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తితో కలిసి విజయసాయి రెడ్డి పర్యటించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన విజయసాయి రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలకగా, స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి గ్రామంలోని చెరువును పరిశీలించి మరింత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ సమీపంలోని స్మశానవాటికను పరిశీలించారు. అనంతరం తాళ్లపూడి గ్రామంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో ఎంపీ విజయసాయి రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ తన స్వగ్రామమైన తాళ్లపూడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో 15 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు ఆయన చెప్పారు. గ్రామంలో ఇరిగేషన్ కాలువల అభివృద్ధి పనులు, రోడ్లు, సైడ్ కాలవలు, గ్రామ కొలనుల వద్ద వాకింగ్ ట్రాక్, గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా సోలార్ విద్యుత్తు లైట్లు, వివాహాది శు భకార్యములకు కన్వెన్షన్ సెంటర్, సాయిబాబా గుడిని అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించడం, మాతమ్మ గుడి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణం, సున్నపుగుంట చెరువు అభివృద్ధి వంటి మొదలైన అభివృద్ధి పనులను మరో ఆరు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలోని స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించామని, అన్ని వసతులతో మహాప్రస్థానం లాగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. గ్రామంలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, చిన్ననాటి జ్ఞాపకాలన్నీ గుర్తుకొచ్చాయని చెప్పారు. బడుగు బలహీన వర్గాల




శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్. డబల్యూ.యస్ ,ఎలక్ట్రికల్ ఎస్ఈలు కృష్ణమోహన్, అశోక్ కుమార్, విజయన్ ,జడ్పీ సీఈఓ చిరంజీవి,సిపిఓ యస్. రాజు, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాబుతో నేను కార్యక్రమం

మాజీ ఏఎంసీ చైర్మన్ దంతులూరి వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ రఘునాథరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ చక్ర ఉదయగిరి వింజమూరు**

వింజమూరు మండలంలోని ప్రధాన పట్టణ పంచాయతీ పరిధిలోని సుజాతనగర్, ఉత్తర హరిజనవాడ కాలనీ ప్రాంతాలలో వింజమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రఘునాథరెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంతులూరి వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్ చల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. అదే విధంగా కరపత్రంలో ఉన్న ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ ను ఇప్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం నాడు బాబుతో నేను కార్యక్రమం కు ప్రజల నుంచి అనూహ్యస్పందన వచ్చిందని ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ ప్రజలే ఆవేదనను వ్యక్తం చేస్తున్నారన్నారు అని తెలిపారు. ఏ తప్పు చేయకుండా ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసి జెడ్ కేటగిరీ భద్రత ఉన్న ఒక ప్రతిపక్ష నాయకుడిని కక్ష పూరితంగా అరెస్టు చేయడం ప్రజలు జీర్ణించుకోలేకుండా ఉన్నారని అన్నారు. ప్రజలు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాకు స్వచ్ఛందంగా మద్దతు తెలపడంతో ఎంతో బలాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. అదే విధంగా మాజీ ఏఎంసి చైర్మన్ దంతులూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు దిశా దశ నిర్దేశిస్తూ అభివృద్ధి పథంలో పయనింపజేస్తూ విజినరీ కలిగిన ఒక ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు పరిపాలన సాగించి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా తన యొక్క విజనరీని చాటు చెప్పిన వ్యక్తిగా పిలిచారన్నారు. ఈ రోజు ఒక వరవడిని సృష్టిస్తూ ఒకే ఒక వ్యక్తి కోసం జిల్లాలు రాష్ట్రాలు కాకుండా యావత్ ప్రపంచ దేశాలు అన్నీ కూడా



ముక్తకంఠంతో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాయని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదన్నారు .రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ ఉందా అని అన్నారు. అదే విధంగా గవర్నర్ వ్యవస్థ కూడా ఏమైపోయిందని ఆవేదన భరితంగా ప్రసంగించారు .2024 ఎన్నికలలో ప్రజలంతా ఒక్కటై నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు నాగిరెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, గురజాల వాసు, వెంకటేశ్వర్లు, చావా మహేంద్ర, ఏగినేని శ్రీనివాసులు, చెన్నుపాటి ప్రసాద్, పాములపాటి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించండి

ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్

**భీమవరం, అక్టోబర్ 11 శ్రీ చక్ర**

చిన్నారులకు ప్రభుత్వం సూచించిన విధంగా సకాలంలో టీకాలు వేయించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తల్లులకు సూచించారు. వీరవాసరం మండలం తోలేరు గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం లో 3 వేల 500 కు పైగానే వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. అదే మాదిరిగా ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యాన్ని మించినది మరొకటి లేదని, అందుకే రాష్ట్రంలో ప్రతి జిల్లాలో కూడా మెడికల్ కాలేజీ లను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. మరి కొన్ని చోట్ల 30 పడకల ఆసుపత్రులను 50 పడకల ఆసుపత్రిలుగా, 50 పడకల ఆసుపత్రులను వంద పడకల ఆసుపత్రిలుగా తీర్చిదిద్ది అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రజలకు వైద్యాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. అంతేకాకుండా కరోనా సమయంలో కరోనా



వైద్యాన్ని కూడా వైయస్సార్ పథకంలో ఉచితంగా అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని అవసరమైన పరీక్షలు చేయించుకుని మందులను తీసుకోవాలని కోరారు.

# మనం లింగ ఆధారిత వివక్షను అంతం చేసే దిశగా అడుగులు వేయాలన్నదే ఈ రోజు ప్రధాన లక్ష్యం.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు ఆశీస్సులు.

జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి.

**భీమవరం అక్టోబర్ 11 శ్రీ చక్ర**

ుధవారం స్థానిక శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక సంఘం ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నేడు ఆడపిల్లల భద్రత విషయంలో మనం ఎంత ముందున్నాం, అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిజంగా జరుపుకోవడానికి కారణాలను ఆమె వివరించారు. విద్యార్థినులు ప్రదర్శించిన ప్ల కార్డులను చదివి వాటి అర్థాన్ని జిల్లా కలెక్టరు వివరించారు. బాలికలు కలిసికట్టుగా ఐకమత్యంగా ఏ సమస్య వచ్చినా తమ గళాన్ని వినిపించాలన్నారు. మనకెందుకులే అనుకుంటే ఆ సమస్య పెద్దది అయ్యి అనేక వివాదాలకు దారితీస్తుందన్నారు. లింగ ఆధారిత వివక్షను అంతం చేసే దిశగా అడుగులు వేయాలన్నదే ఈ రోజు ప్రధాన లక్ష్యం అని, ప్రతి సంవత్సరం అక్టోబరు 11వ తేదీన అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. మహిళల భద్రత, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి అంశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం దిశ యాక్టు చట్టం తీసుకొచ్చిందని బాలికల నుండి మహిళల వరకు దీన్ని పూర్తి అవగాహన పెంచుకుని, సెల్ ఫోన్ లో యాప్ ను డౌన్లోడ్ చేసుకోవా లన్నారు. లింగ ఆధారంగా వివక్షత తరచుగా ఇంట్లోనే మొదలవుతుందని, తల్లితండ్రులు కుటుంబ పెద్దలు అర్థం చేసుకుని మగవారితో సమానంగా ఆడవారిని పెంచాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.




ఏ ముందుగా పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టరు మొక్కలు నాటారు.ఏ అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన బాలికలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను జిల్లా కలెక్టరు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతా రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, తహశీల్దారు వై.రవికుమార్, హెల్త్ ప్రోగ్రామ్ అధికారి డా.జి సుగుణ రాజు, ప్రధానో పాధ్యాయులు జె.సుధారాణి, ఐసిడియస్ ఈవో సిహెచ్ సుజాతా లక్ష్మి, ఉపాధ్యాయులు, ఐసిడియస్ సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు..

# పొదుపు సంఘాలపై సమీక్ష నిర్వహించిన వైనా రూతు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న వరికుంటపాడు పంచాయతీ సర్పంచ్ కొండే పోగు దిలీప్ కుమార్**

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**



వరికుంటపాడు మండలం లోని స్త్రీ శక్తి భవనం లో మండల ఏపీఎం వైనా రూతు ఆధ్వర్యంలో విఓఏలతో స్త్రీ నిధి మేనేజర్ మౌనిక నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక పంచాయతీ సర్పంచ్ కొండే పోగు దిలీప్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం స్త్రీ నిధి మేనేజర్ మాట్లాడుతూ ప్రతి నెల 15వ తేదిన %బాం+% సభ్యులు రికవరీ బ్యాంక్ నందు జమ చేసే విధంగా కార్యాచరణ చేయాలనీ కోరారు. ఈ అక్టోబర్ నెల నందు ప్రతి గ్రూప్ లో అంతర్గత అప్పులు తీసుకొనే విధంగా అన్ని గ్రూపుల సభ్యులుకు తెలియజేయాలనీ అన్నారు. అలాగే అర్హత ఉండి అవసరం ఉన్న వారికి బ్యాంక్ లింకేజి ద్వారా రుణాలు మంజూరు చేపించాలని ఏపీఎం వైనా రుతు విఓఏ లకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సీసీ ప్రమీల, అగ్రికల్చర్ సీసీ రవి, విఓఏ లు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయండి

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామ సర్పంచ్ పెద్ద మౌలాలి, మాజీ



ఏఎంసీ డైరెక్టర్ ఓబయ్య మాట్లాడుతూ మా గ్రామంలోని ఎంపీపీ స్కూల్ వద్ద నేడు అనగా తేదీ :-12-10-2023 గురువారం నాడు ఉదయం 10:00 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై. యస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరగనున్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి %గ్లాజ% ,ఎంపీపీ , సొసైటీ చైర్మన్ మరియు సొసైటీ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ లు,%జీజూ% అధ్యక్షులు,అన్ని గ్రామాల్లోని వైస్సార్సీపీ ముఖ్య నాయకులు,సచివాలయ సిబ్బంది, సచివాలయం అధ్యక్షులు, వాలంటీర్స్, గృహ సారదలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే సచివాలయ పరిధిలోని ప్రజలు ప్రతి ఒక్కరు మరియు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, బాలింతలు, గర్భవతులు ,కంటి సమస్యలు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా ఈ కార్యక్రమం లో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందాలని అన్నారు.

# మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ బీమా నగదు అందజేత

మాజీ మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని కాంచెరువు గ్రామం లో మాజీ మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన చౌడూరి నాగయ్య గుండె పోటు తో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ భీమా నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌడూరి నాగయ్య గుండె పోటు తో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకం ద్వారా దహన సంస్కారాలు నిమిత్తం వారి భార్య లక్ష్మీదేవి కి 10,000 రూపాయలు గ్రామ పంచాయతీ సర్పంచ్ మందలపు మల్లీశ్వరి అందించారు. మిగిలిన 90,000 రూపాయల నగదు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిలానీ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉప్పుటూరి బాలగంగులు, మానం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యపురి పాలెం,ఈస్ట్ కంతాలపల్లి గ్రామాల్లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**భీమవరం అక్టోబర్ 11, శ్రీ చక్ర**



అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బుధవారం వీరవాసరం మండలం మత్స్యపురిపాలెం,ఈస్ట్ కమతాలపల్లి గ్రామాల్లో అంగన్వాడి సెంటర్ ద్వారా బాలికలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో బాలికల హక్కులు గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, సమాజంలో ఏ విధంగా ఉండాలి అని బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు వై వెంకటలక్ష్మి సిహెచ్ ఎస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

## తోలేరు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ అభినందనీయం

– ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**వీరవాసరం అక్టోబర్ 11 శ్రీ చక్ర**

అంగన్వాడి సెంటర్ ద్వారా రాష్ట్రంలో గర్భిణీలకు బాలింతలకు, చంటి పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వీరవాసరం మండలం తోలేరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తోలేరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనశాలను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ అంగన్వాడీ టీచర్లు ఆయాలు తయారు చేసిన వంట పదార్థాలు,పిండి పదార్థాలు చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మంచి క్వాలిటీ రుచికరంగా, గర్భిణీ స్త్రీలకు చంటి పిల్లలకు, బాలింతలకు అందించడం అభినందనీయం అన్నారు... మండలంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు బాగా పనిచేస్తున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఐసిడిఎస్ పిడి సుజాత రాణి ఎంపీడీవో కే జ్యోతి.సూపర్వైజర్ గీత అంగన్వాడి ఉపాధ్యాయులు నిర్మల, డి గంగాభవాని, పెద్ద రెహమాన్, కే వెంకటేశ్వర్లమ్మ, జి లక్ష్మీదేవి, ఎం వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వీరవాసరంలో అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం. ర్యాలీ,సమావేశం

**వీరవాసరం అక్టోబర్ 11, శ్రీ చక్ర**



అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బుధవారం వీరవాసరం మండలం వీరవాసరం గ్రామంలో అన్ని అంగన్వాడి సెంటర్ల ఆయాలు, టీచర్లు బాలికలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎం ఆర్ కే జడ్పీ హైస్కూల్ లోను, లిటిల్ బర్డ్స్ కాన్వెంట్ ఇతర పాఠశాలలోనూ జరిగిన సమావేశంలో బాలికల హక్కులు గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, సమాజంలో ఏ విధంగా ఉండాలి అని బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ టీచర్లు వర్కర్లు,ఆర్ వి వరలక్ష్మి ఏ శాంతకుమారి, పి నాగరత్నం, బి అన్నపూర్ణ,జి గంగాభవాని, జెస్సి రాణి, ఎం విజయకుమారి, నాగమణి, జి మంగ, వి సూర్యనారాయణమ్మ, బి సత్యవతి,జెవివి ఝాన్సీ రాణి జీబీ రమణకుమారి ఎస్తేర్ రాణి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వైపరీత్యాలు నివారించడానికి స్థానిక సంస్థల భాగ్వామ్యం

కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మిన్ స్టేషన్ (కిలా) పరిశీలనా...

**ప్రత్తిపాడు: అక్టోబర్ 11 ( శ్రీ చక్ర )**



ప్రకృతి వైపరీత్యాలు నివారించడానికి స్థానిక సంస్థల భాగ్వామ్యం చేసే విధంగా కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మిన్ స్టేషన్ (కిలా) సంస్థ ఆధ్వర్యంలో పరిశీలనా కార్యక్రమాన్ని ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామపంచాయతీ పరిధిలో జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎస్ ఓ సంస్థ ప్రభుత్వ విపత్తు నిర్వహణ పథకం స్థానిక సంస్థల కోసం విపత్తు నిర్వహణ ప్రణాళిక కోసం కాకినాడ జిల్లాలో ప్రత్తిపాడు మండలం లో ధర్మవరం గ్రామపంచాయతీని ఎంపిక చేసుకోవడం జరిగిందని జిల్లా ఐఎస్ఓ కోఆర్డినేటర్ రషీద్ ఏమ్ తెలియజేశారు.కిలా (కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మిన్ స్టేషన్ ) ఆధ్వర్యంలో స్థానిక సౌపరిపాలన సంస్థల వార్షిక ప్రణాళికలు విపత్తుల నిర్వహణ ప్రణాళికల అమలు చేయు విధానాన్ని నిర్ణయించేందుకు ఆ గ్రామంలోని వసతులు, సదుపాయాలు మౌలిక సదుపాయాలు అన్ని పరిశీలించి వీటిపై పూర్తిస్థాయిలో నివేదికలు సిద్ధం చేసి విడుదల చేయాలని ఆయన తెలిపారు. స్థానిక సౌపరిపాలన సంస్థల వార్షిక బడ్జెట్లో భాగంగా విపత్తు నిర్వహణ ప్రణాళికలను అమలు చేస్తరని కూడా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎమ్.వి. అర్. కుమార్ బాబు, ఇన్చార్జి ఇ.ఓ.పి.అర్.డి.ద్విభాష్యం శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ బెందుకుర్తి సుశీల అబ్బాయి, మాజీ సొసైటీ చైర్మన్ జువ్వల చినబాబు, గ్రామ పరిస్థితిని చూపించి గ్రామంలో ఉన్న అన్ని వాటిని చూపించారు. ప్రతి గ్రామపంచాయతీ ఉత్తమమైన పంచాయతీగా అవార్డులు పొందే విధంగా అన్ని సదుపాయాలు అమలు జరిపి అభివృద్ధి పరచాలని రషీద్ ఎమ్ పాలకవర్గానికి సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం కాకినాడ రూరల్ పంచాయతీలకు తిరిగి వెళ్లారు. గ్రామపంచాయతీ సూపర్ పాలన విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు.

# విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా "స్పార్క్ట్యాంక్ "-2023 ఫైనల్స్






**భీమవరం అక్టోబర్ 11 శ్రీ చక్ర**

డా బి.వి. రాజు ఫౌండేషన్ మరియు విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో బుధవారం "స్పాట్ ట్యాంక్ 2023 ఫైనల్స్ "కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ డా. దశిక సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస కార్యకలాపాలు అనుమతిస్తాయి అని ముఖ్యంగా విమర్శనాత్మక ఆలోచన సహకారం సృజనాత్మకత మరియు కమ్యూనికేషన్ వంటేవి ఇంజనీరింగ్ విద్యార్థులు కలిగి ఉండాలి అని అన్నారు. స్పాట్ ట్యాంక్ 2023 యొక్క ముఖ్యమైన ఉద్దేశం పరిష్కారాన్ని చురుకుగా ఆలోచించి ముందుకు తీసుకురావడానికి విద్యార్థులను ప్రేరేపించడం అని అన్నారు. విద్యార్థులు అన్ని శాఖల సహాయంతో ఇంటర్ డిసిప్లినరీ మరియు ప్రాక్టికల్ లెర్నింగ్ ప్రాజెక్టులను చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఇన్నోవేషన్ ఏంట్రప్రేన్యూర్ షిప్ (వేదిక్ ) డైరెక్టర్ డాక్టర్ ఎం . కె కౌశిక్ మాట్లాడుతూ విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిర్వహించిన స్పాట్ ట్యాంక్ 2023 బిజినెస్ క్లాస్ మోడల్ లాగా ఉంది అని తెలియజేశారు.స్పాట్ ట్యాంక్ 2023 కార్యక్రమం ఐఐటీస్ మరియు నిట్స్ ప్రమాణాలలో నిర్వహించబడింది అని తెలియజేశారు చివరి 9 ప్రాజెక్టులలో ముఖ్య అతిథి కౌశిక్ గారు మొదట రెండవ మరియు తృతీయ బహుమతులను ప్రకటించారు మొదటి బహుమతి విజేతలుగా డ్రోన్ బృందం 2వ బహుమతులు విజేతగా న్యూజన్ లీడర్స్ 3వ బహుమతి విజేతలుగా డేటాటోప్స్ నిలిచారు.అనంతరం విజేతలకు ట్రోఫీ మరియు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.ఎస్.ఎన్ నరసింహారాజు మాట్లాడుతూ మొత్తం 120 జట్లు పాల్గొన్నారు అని అందులో ఈ రోజు 9 జట్లు ఫైనల్లో నిలిచాయని అన్నారు. సమస్య, ప్రజెంటేషన్ అప్లికేషన్ కళాశాలపై స్ప్రిన్సిపాల్ ప్రో. కె. శ్రీనివాస్, విభాగదీపతులు ఐఐసీ కోఆర్డినేటర్లు, ఫ్యాకల్టీ మోటార్లు బోధన, సహాయక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో ఉండాలి

విద్యార్థులు ఇటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకం

ప్రముఖ వాస్తు జ్యోతిష్యం సిద్ధాంతి విద్యాసాగర్

**భీమవరం అక్టోబర్ 11 శ్రీ చక్ర**

ప్రతి మనిషి జీవితంలో తప్పనిసరిగా ఆధ్యాత్మిక చింతన భావన తో మానసిక ప్రశాంతత లభిస్తుంది. మన మనసులో సరికొత్త నిర్ణయాలతో జీవితంలో ఏదైతే సాధించలాని అనుకున్న పనులన్నీ తప్పనిసరిగా సాధిస్తారని మనిషి నిత్య జీవితంలో ఎన్నో జీవన ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆ ఆవేశంగా తీసుకున్న నిర్ణయాలతో బంగారు ఉజ్వల భవిష్యత్తులను పాడు చేసుకుంటున్నారని ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ శాంతి మార్గాన్ని ఎన్నుకోవాలనీ మీ సమస్యలను ధైర్యంగా పరిష్కరించుకోవాలని ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉందని ప్రతి ఒక్కరికి గెలుపు ఓటములు సహజమని తెలుసుకోవాలి అని మన జీవితంలో విజయం సాధించాలంటే పట్టుదల తో పాటు ఓపిక చాలా ప్రథమ స్థానం వాహిస్తుందని పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణం ప్రముఖ జ్యోతిష్య వాస్తు సిద్ధాంతి గాడేపల్లి విద్యాసాగర్ అన్నారు. ఈ మేరకు భీమవరం ఆదివారం బజార్ సెంటర్ చాంబర్ ఆప్ కామర్స్ ప్రక్కన విద్యాసాగర్ జ్యోతిష్య కార్యాలయంలో హైదరాబాద్ వాస్తవ్యులు తామడ శ్రీనివాస్ శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు అమనాపు శ్రీదేవి, పద్మావతి శివ పార్వతి, ఆధ్వర్యంలో ప్రముఖ సిద్ధాంతి విద్యాసాగర్ కు గౌరవ సత్కారం తోపాటు అభినందనలు తెలియజేశారు .ఈ సందర్భంగా హైదరాబాద్ తామాడ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులు విద్యలో విఫలమైన ఉద్యోగ ప్రయత్నాల్లో విఫలమై మానసిక ఇబ్బందులు పడుతున్నా విద్యార్థులకు మానసిక ధైర్యం అందిస్తూ రానున్న భవిష్యత్తును మీరు ఎలా ఎదుర్కొంటే మనం విజయం సాధించగలమో అని పూర్తిస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థినీ



విద్యార్థులకి వారి తల్లితండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తల్లితండ్రుల ఆశయాలని నిలబెట్టేందుకు చక్కటి కౌన్సిలింగ్ ఇస్తున్నారని ఎంతోమంది విద్యార్థులు మారిన సందర్భాలు కూడా ఉన్నాయని అందుకే గాడేపల్లి విద్యాసాగర్ కు సత్కారం అందించడం చాలా ఆనందంగా వుంది అని అన్నారు.ఇటువంటివారు సమాజానికి చాలా అవసరం అని విద్యాసాగర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వాసులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

**ప్రత్తిపాడు: అక్టోబర్ 11 ( శ్రీ చక్ర)**

ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత..

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తనమాని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం, పోతులూరు గ్రామంలో శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్ ఆదేశాలు మేరకు వై సి పి పార్టీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున అందించే పలుసేవలను అక్కడికక్కడే ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపు నిచ్చారు. శాంతి ఆశ్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కే. మురలీమోహన్ రెడ్డి సంయుక్త పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో 612 మంది గ్రామస్తులకు వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. వైద్యులు జి.శివకృష్ణ, సాహితి, రత్నబాబు,సౌజన్య మనోహర్ ప్రసాద్,కే. జి. విన్నీలా, తదితరులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో ,యమ్. పి. పి. గోళ్ళ క్రాంతి సుధాకర్, ప్రత్తిపాడు మండల మార్కెట్ యార్డ్ ఉప చైర్మన్ శేరు కృష్ణ, గ్రామ సర్పంచ్ బొండు రాంబాబు, సచివాలయం కన్వీనర్, నాగులాపల్లి రాంబాబు, మాజీ ఎంపీటీసీ మరియు మార్కెర్ యార్డ్ మెంబెర్ నాగులాపల్లి బాబ్జి,ఉపసర్పంచ్ బర్ల



చక్రం,ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు,వైసీపీ పార్టీ జె.సి. యస్. ప్రోగ్రామ్ఇంచార్జ్ రామిశెట్టి చిన్న బాబు,వార్డ్ మెంబెర్స్, సిద్ధ రాజా, మానుకొండ స్వామి,వాకపల్లి మాజీ సర్పంచ్ ముడదా రమణ,సిద్ధ దొరబాబు, ఆవాల చంద్రరావు, చేనుబోయిన నాగార్జునుడు, సచివాలయ సిబ్బంది, వైద్య బృందం, వాలంటీర్లు.వై సీపీ పార్టీ కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న కోసం గ్రామాల్లో రచ్చబండ చేపట్టిన టిడిపి..

**ప్రత్తిపాడు: అక్టోబర్ 11 ( శ్రీ చక్ర)**

టిడిపి అధినేత చంద్రబాబు నిజాయితీకి మారుపేరు అని చంద్రన్న కోసం గ్రామాల్లో రచ్చబండ బాబు తో నేనుకార్యక్రమం టిడిపి చెప్పట్టింది. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టు అయ్యి నెల రోజులు గా జైలు లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సంఘీభావం తెలుపుతూ నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో బాబు తో నేనుకార్యక్రమం యూనిట్ ల వారీగా ప్రారంభం చేయడం జరిగింది.కార్యక్రమం లో భాగంగా నేడు ప్రత్తిపాడు లో మునసీబు గారి రామాలయం వీధిలో సత్య ప్రభ రాజా స్థానిక మహిళలు అందరి తో కలిసి ఇంటింటికి తిరుగుతూకరపత్రాలు పంచుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి, జగన్ అరాచక పాలన గురించి వివరించారు.అనంతరం రామాలయం వద్ద నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం లో సత్య ప్రభ రాజా మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపైజగన్ అక్రమ కేసులు పెట్టి అవినీతి మరక అంటించాలని ప్రయత్నం చేస్తున్నారుఅన్నారు,స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్ ల పేరిట చంద్రబాబు పై తప్పుడు కేసులు బనాయించి వేదించే ప్రయత్నం చేస్తున్నారు.చంద్రబాబు మచ్చలేని చంద్రుడు అని వారికిచిన్న మచ్చ అయినా తీసుకు రావాలి అని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తోంది అన్నారు.అధికారం లో ఉండగా టీడీపీ వాళ్లు 6 లక్షల కోట్లు దోచుకొన్నారు అని ఆరోపించిన వైస్సార్సీపీ వారి ప్రభుత్వం అధికారం లో ఉన్నా కూడాగత తెలుగుదేశం ప్రభుత్వం యొక్క అవినీతి ని కనీసం 60 రూపాయలు కూడా పట్టుకోలేక పోయింది అన్నారు.అది చంద్రబాబు యొక్కనిజాయితీ కి నిదర్శనం అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ ద్వారాఎందరో యువత ఉపాధి, ఉద్యోగాలు పొందారు..అందులో రూపాయి అవినీతి జరగలేదు.ఇన్నర్ రింగ్ రోడ్డు అనేది లేదు.అదో స్కాం అంటూ మరో తప్పుడు కేసు.ఫైబర్ గ్రిడ్ పేరిట కేసు అంటూ వేదిస్తున్నారు అని ఆమె అన్నారు.280 కోట్లు ఖర్చు పెట్టిన ఫైబర్ గ్రిడ్ పథకం గత ప్రభుత్వం నకు 900 కోట్ల రూపాయలు ఆదాయం తీసుకొచ్చింది అని అన్నారు.సంపద సృష్టించడమే చంద్రబాబు కి తెలుసు అని జగన్ కి వలె దోచుకోవడం, దాచుకోవడం తెలీదు అన్నారు.149 రూపాయలు కే ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్ నెట్.టీవీ కేబుల్ కనెక్షన్.ఫోన్ అందించిన ఘనత చంద్రబాబు ది అయితే అదే ఫైబర్ గ్రిడ్ ద్వారా జగన్ 450 రూపాయలు వసూలు చేస్తున్నాడు అన్నారు.జగన్ కి ఓటమి భయం పట్టుకుంది.అందుకనే వ్యవస్థల్ని మేనేజ్ చేసి కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నాడు.జగన్ పాలన లో హత్యారాజకీయాలు చేసే నేరస్తులు బయట తిరుగుతున్నారు.నిరఫరాదులు జైళ్ళకి వెళ్తున్నారు.జగన్ ఎన్ని కుట్రలు చేసినచంద్రబాబు కడిగిన ముత్యం వలె అక్రమ కేసులు నుండి బయట పడతారు..జగన్ ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా నిలబడవు అన్నారు.ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదు.ఇక ప్రజాక్షేత్రం లోనే తేల్చుకొంటాం అన్నారు.రాబోయే ఎన్నికల సమరం లో మా పార్టీ ఘన విజయం సాధించడం జరుగుతుంది.చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కలయిక లోప్రభుత్వం ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.కార్యక్రమం లో టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్నే బలి చేసిన సీఎం జగన్

టిడిపిని టార్గెట్ చేసిన వైనం.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి, అక్టోబర్ 11 (శ్రీచక్ర)**

ప్రజా ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి.., రాజకీయ..,స్వ ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ నే బలి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్ ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు.. తెలుగుదేశం పార్టీ నాయకుల పై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులు గురిచేయడం జగన్ కుట్ర రాజకీయాలకు నిదర్శమని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నడుచుకుంటున్న విధానాలపై తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫైర్ అయ్యారు. టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్, తిరుపతి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి సుగుణమ్మ బుధవారం మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ ఇంట్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ..,రాజ్యాంగ విలువల్ని కాలరాస్తున్న వైకాపా ప్రభుత్వ తీరును ప్రశ్నించినందుకే సీఎం జగన్ టిడిపిని టార్గెట్ చేశారని చెప్పారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకపోయినా..,ఆయనపై అభియోగాలు మోపుతూ..,అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేయించిన నియంత్రత్వ ధోరణి జగన్మోహన్ రెడ్డి సొంతమన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రమని, అందుకోసం ఏపీలో నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు ముందుకు సాగకపోవడంతో..,వాటిపై గళం ఎత్తిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడిని సీఎం జగన్ టార్గెట్ చేసి మరీ తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. చంద్రబాబుకు బెయిల్ రాకుండా వ్యవస్థలనే



మేనేజ్ చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆరోపించారు. అంతటితో ఆగని జగన్..,ఇటీవల జరిగిన వైకాపా విస్తృత స్థాయి సమావేశంలో చంద్రబాబు అరెస్టుకు తనకు ఎలాంటి సంబంధం లేదు అని చెప్పి వైకాపా శ్రేణులనే మాయ చేసిన గొప్ప నటుడు జగన్మోహన్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. వైకాపా విధానాలు ఆంధ్రప్రదేశ్ కు శాపంగా మారాయని, నియంతృత్వ పోకడలతో రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజా కోర్టులో గుణపాఠం తెప్పదని నరసింహా యాదవ్..,సుగుణమ్మ హెచ్చరించారు.

# పాడి రైతులకు వెన్నూ దన్నుగా మిల్క్ సొసైటీ

సేవలు మరింత విస్తరణ యం ఎల్ ఎ చెర్మన్ మధుసూదన్

**శ్రీకాళహస్తి అక్టోబర్ 11 ( శ్రీచక్ర) :**

ది కాళహస్తి కో-ఆపరేటివ్ పాల సరఫరా సంఘం పాడి రైతులకు వెన్నూ దన్నుగా నిలుస్తోందని ఆ సొసైటీ చైర్మన్ మునగాల మధుసూదన్ రావు అన్నారు. పాడి రైతులకు మరింత అండగా నిలిచేలా సేవలను విస్తరించనున్నామని భరోసా ఇచ్చారు. పాల సరఫరా సంఘం నూతన పాలక వర్గం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తయిన సందర్భంగా స్థానిక సంఘం సొసైటీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పాడి రైతులు, పట్టణ ప్రజల ప్రయోజనార్ధం 1952లో పాల సరఫరా సంఘం ఏర్పడిందన్నారు. మాధవరావు, వసంత రావులు ఆద్యులుగా సంఘానికి ప్రాణం పోశారనీ, లాభాల్లో నిలపారని కొనియాడారు. వారి వారసులుగా నేటితరం పాలక మండళ్ళు పాడి రైతులకు అండగా నిలబడుతుండటం హర్షణీయమన్నారు. పాల సరఫరా సంఘం పరిధిలో దాదాపు 20 కిలోమీటర్ల మేర సుమారు 29 గ్రామాల్లో 46 యార్డ్ ల గుండా 5400 మంది పాడి రైతుల ద్వారా రోజుకు 9 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామని చెప్పారు. ఇందులో 5 వేల లీటర్ల పాలను పట్టణ ప్రజలకు నేరుగా విక్రయిస్తుండగా, 1400 లీటర్ల పాలను వివిధ పాల ఉత్పత్తుల కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. మిగిలిన పాలను ప్రయివేట్ డైరీలకు విక్రయిస్తున్నామని చెప్పారు. పాలు, పాల ఉత్పత్తుల ద్వారా రైతులకు వస్తున్న ఆదాయాన్ని పాడి రైతులు, సిబ్బందికే ప్రోత్సాహకాలుగా అందిస్తున్నామని అన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో పాడి రైతులకు రెండు దఫాలుగా రూ.53 లక్షలు, ఉద్యోగులకు రూ.12.37 లక్షలు ప్రోత్సాహకాల రూపంలో అందించామని చెప్పారు. పాలు, పాల ఉత్పత్తుల అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయాకి పన్ను కట్టాల్సి వస్తుందనీ, ఆ ఆదాయాన్ని పాడి రైతులకే ప్రోత్సాహక రూపంలో అందిస్తూ అండగా నిలుస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాడి రైతులను ప్రోత్సహించేందుకుగాను రూ.21.49 లక్షలు ఖర్చుచేసి బహుమతులు అందించామని వివరించారు. పాడి రైతుకు పాల ధరపై లీటర్ కు రూ.3 పెంచామనీ, అదే లీటర్ పాలను రూ.37కే పట్టణ ప్రజలకు అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని పాల కేంద్రాలను ఏర్పాటు చేసి పాల ఉత్పత్తులను, పాల సరఫరాను ప్రజలకు అందిస్తామని చెప్పారు. రూ.కోటి నికరాదాయం వచ్చేలా పాలకమండలి ప్రణాళికలు సిద్ధం చేస్తోందనీ, త్వరలోనే





లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మీడియా సహకారం, ప్రచారం వల్ల ది కాళహస్తి పాల సరఫరా సంఘం పాల ఉత్పత్తులకు దేశీయంగా, అంతర్జాతీయంగా ఖ్యాతి, డిమాండ్ ఏర్పడిందనీ, భవిష్యత్తులోనూ మీడియా సహకారం ఉండాలని కోరారు. డైరెక్టర్లు హరినాథ్ రెడ్డి, రామయ్య, రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, ముని చంద్రా రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోలా ఆనంద్ కుమార్ ఘనంగా సన్మానించిన బీజేపీ నూతన జిల్లా నాయకులు

**శ్రీకాళహస్తి అక్టోబర్ 11 ( శ్రీచక్ర) :**

కోలా ఆనంద్ కు ఘనంగా కృతజ్ఞతలు తెల్పిన నూతన బీజేపీ జిల్లా నేతలు.పార్టీకి విధేయులుగా పని చేస్తామని హామీ తెల్పిన జిల్లా నాయకులు.బి. డి. బాలాజీ, జిల్లా ప్రధానకార్యదర్శి, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా సెక్రటరీ. కొండేటి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ వారి స్వగృహం నందు 11. 10. 2023 తేదీన ఉదయం 11.00 గం.లకు నూతన జిల్లా బీజేపీ నేతలు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బి. డి. బాలాజీ మరియు కొండేటి గోపాల్ కలసి కోలా ఆనంద్ ఘనంగా సన్మానించారు. కోలా ఆనంద్ కుమార్ ఆశీస్సులతో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి జిల్లా కార్యవర్గంలోకి శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డిని జిల్లా సెక్రెటరీగా, ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షులు బి. డి. బాలాజీని జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరియు జిల్లా సభ్యులు కొండేటి గోపాల్ ని జిల్లా ఉపాధ్యక్షులుగా పదవులు కట్టపెట్టడంలో కోలా ఆనంద్ కుమార్ కృషి చేశారని ఈ సందర్భంగా ఆయనకు నూతన జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషిచేసి, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సన్నారెడ్డి దయాకర రెడ్డి , జిల్లా అధ్యక్షులు బి. చంద్రప్ప



మరియు భారతీయ జనతా పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని నాయకులకు, జిల్లా మరియు రాష్ట్ర నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బి. డి. బాలాజీ, కొండేటి గోపాల్ ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై పల్లె పల్లెలో "బాబుతో నేను" కరపత్రాల పంపిణీ...

"బాబుతో నేను" కరపత్రాలను పంపిణీ చేస్తున్న పులివర్తి వినీల్...

**చంద్రగిరి 11 అక్టోబర్ (శ్రీచక్ర)**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా "బాబుతో నేను" అనే కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.బుధవారం సాయంత్రం కొటాల , పుల్లయ్యగారిపల్లి హరిజనవాడల్లో పులివర్తి వినీల్ పర్యటించారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం పలికారు. మహిళలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, పక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించాలని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడు పులివర్తి నాని....నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. వాడవాడలలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# ఎక్కడ బడిన చెత్త అక్కడే




**శ్రీ చక్ర వెంకటగిరి**

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం వెంకటగిరి మున్సిపాలిటీ 25వ వార్డులు పరిధిలోని పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించుకోవడంతో ప్రజలు విష జ్వరాలు బారిన పడే అవకాశాలు ఉన్నాయని పలువురు చెప్పుకుంటున్నారు. అదేవిధంగా వెంకటగిరి శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర పూర్తయి వారం రోజులు కావస్తున్న పేరుకుపోయినచెత్తను సక్రమంగా శుభ్రం చేయకుండా ఎక్కడబడితే అక్కడ వదిలేసి ఉన్నారని అంటున్నారు. అదేవిధంగా సైడు కాలవల్లో ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు పిచ్చి మొక్కలు సైడ్ కాలవల్లో నిలబడడంతో పేరుకుపోయిన బురద వంటి వ్యర్థ వస్తువులు దుర్వాసన వస్తుంది అని తెలిపారు... అదేవిధంగా దోమలు బెడద ఎక్కువగా ఉందని వెంటనే మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్యం పనులు సక్రమంగా నిర్వర్తించాలని వార్డులో ప్రజలు కోరుతున్నారు.

# సమన్వయంతో గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి. కమిషనర్ హరిత



**తిరుపతి, అక్టోబర్ 11 (శ్రీచక్ర)**

నగరపాలక సంస్థ, గృహ నిర్మాణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల పురోగతిపై బుధవారం ఉదయం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక అధికారి రామచంద్ర రెడ్డి, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించిన ఐదు జగనన్న లేఔట్ల లో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక ఇంజినీర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని అన్నారు. ముఖ్యంగా జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలు అయిన విద్యుత్, నీటి సరఫరా, రోడ్లు వంటివి కొంతమేర ఏర్పాటు చేసినా అన్ని చోట్ల ఏర్పాటు చేయాలని అన్నారు. స్టేజిల వారీగా బిల్లుల మంజూరు, తదితర అంశాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఇండ్లకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న గృహాలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, నగరపాలక సంస్థ, గృహ నిర్మాణ శాఖ డి. ఈ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది, చంద్రబాబు ఏ తప్పు చేయలేదు

అందుకే ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ కేసుల్లో ఊరట. టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్

**తిరుపతి, అక్టోబర్ 11 (శ్రీచక్ర)**



రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పని చేశారని, దాని ఫలితంగానే ఇన్నర్ రింగురోడ్డు, ఫైబర్ కేసుల్లో ఆయనకు ఊరట లభించిందని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్ అన్నారు. బుధవారం హైకోర్టులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఇన్నర్ రింగ్రోడ్డు, ఫైబర్ కేసుల్లో ఊరట లభించడంపై నరసింహా యాదవ్ స్పందించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలనే దురుద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి..,టిడిపిని ఇరుకును పెట్టాలని, చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. నవ్యాంధ్ర ప్రగతి కోసం పాటుపడిన చంద్రబాబును అక్రమ కేసులు ఏమీ చేయలేమన్నారు. ఫలితంగానే ఇవాళ హైకోర్టులో చంద్రబాబుకు ఊరట లభించిందని చెప్పారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని, నరసింహా యాదవ్ అన్నారు. కుట్ర రాజకీయాలతో పాలన చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

# శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



**తిరుచానూరు అక్టోబర్ 11 (శ్రీచక్ర)**

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, అర్చన చేపట్టారు. ఆ తరువాత యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మూలవిరాట్‌కు, ఉత్సవర్లకు, శ్రీ పద్మావతి అమ్మవారికి, శ్రీ ఆండాళ్ అమ్మవారికి, జయవిజయులకు, గరుడాళ్వార్‌కు, శ్రీ ఆంజనేయస్వామివారికి, ధ్వజస్థంభం, ఇతర పరివార దేవతలకు పవిత్ర సమర్పణ నిర్వహించారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఎస్ఓ శైలేంద్రబాబు, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణబట్టర్ తిప్పయాచార్యులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం శ్రీ స్వామి అమ్మ వార్ల హుండి ద్వారా వచ్చిన నగదు




**శ్రీకాళహస్తి అక్టోబర్ 11 ( శ్రీచక్ర) :**

శ్రీ స్వామి అమ్మ వార్ల హుండి ద్వారా వచ్చిన నగదు 11-10-2023 శ్రీ స్వామి అమ్మ వార్ల హుండి ద్వారా వచ్చిన నగదును ఈ రోజు లెక్కింపు జరిగింది. వాటి వివరములు

మొత్తం నగదు: 1,07,26,637/-

బంగారు : 000.035.000

వెండి: కేజి 348.600 %స్త్ర

%విదేశీ నగదు : 67 నోట్లు

యూ ఎస్ ఎ : 11

మలేసియా : 46

ఇతరములు. 05

యూఏఈ బీ 03

ఆస్ట్రియా . బీ 02

ఈ నగదు మొత్తము 20 రోజులకు వచ్చినది చివరి హుండీ కౌంటింగ్ 21-09-2023

# పేకాట స్థావరంపై దాడి



**శ్రీ చక్ర వెంకటగిరి**

తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం అమ్మపాలెం గ్రామ సమీపంలో పేకాట స్థావరం పై బుధవారం దాడి చేసినట్లు సెబ్ సీఐ నాగేశ్వరావు తెలిపారు.. ముందుగా అందిన సమాచారం మేరకు దాడులు చేపట్టగా పేకాట ఆడుతున్న ఆరుగురు లో నలుగురు పోలీసులు చేతికి చిక్కారని, మరో ఇద్దరు పరారయ్యారు అన్నారు... వీరి నుంచి రూ 4800 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు...పారిపోయినవి వారి వివరాలు కూడా సేకరించి కేసు నమోదు చేపడుతున్నట్లు తెలిపారు... ఈ దాడుల్లో ఎస్ఐ గంగాధర్, నరసింహారావు, శేఖర్, పుల్లయ్య, పుట్టయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# మీ ఇంటి ఆడపడుచును ఆదరించి ఆశీర్వదించండి

ఒక్క అవకాశం ఇచ్చి పులివర్తి నాని ని ఎమ్ ఎల్ ఏ గా గెలిపించండి...

"బాబుతో నేను" కార్యక్రమం లో పులివర్తి సుధారెడ్డి.

**యర్రావారిపాలెం 11 అక్టోబర్ (శ్రీచక్ర)**

యర్రావారిపాలెం మండలం, చెరుకువారిపల్లె పంచాయతీలో "బాబుతో నేను" కార్యక్రమం పులివర్తి సుధారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఇంటి ఇంటికి వెళ్లి ఒక్క అవకాశం ఇచ్చి పులివర్తి నానిని ఎమ్మెల్యే గా గెలిపించాలని సుధారెడ్డి కోరారు. రెండుసార్లు ఇప్పుడున్న ఎమ్.ఎల్.ఏ కి అవకాశం ఇచ్చారు. నానికి ఒక్క అవకాశం ఇవ్వండి మీ గ్రామాలలో మౌళికవసతులు కు పెద్దపీఠ వేస్తామని భరోసా ఇచ్చారు. పంచాయితీలోని ప్రజలు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. చెరుకువారి పల్లె పంచాయతీలో పుట్టావాండ్ల పల్లి, బూడిదేటివారిపల్లె, స్వర్ణవారిపల్లె, కక్కేవారిపల్లె మరియు చెరుకువారిపల్లెల్లో కొనసాగుతున్న "బాబుతో నేను" కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పులివర్తి నాని గెలిపించారని కోరారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై పల్లెల్లో ప్రజలకు తెలియజేస్తూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. సుధా రెడ్డి రాకతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొనడంతో టిడిపి మరియు జేనసేన



కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో సుధా రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం పలికారు. గ్రామంలోని ఆడపడుచులు ఎరుపు రంగు నీళ్లతో దిష్టి తీసి గ్రామంలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో టిడిపి మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య "మహమ్మద్ రఫీ" అంతిమ వీడ్కోలు

విషాదవదనంలో బొప్పరాజు పల్లి పంచాయితీ..

అత్యంత ఆప్తుడును కోల్పోయాం..

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పిల్లలకు ఉచిత విద్యా, కుటుంబానికి ఆర్థిక సాయం...

....."పులివర్తి నాని"

**రామచంద్రాపురం 11 అక్టోబర్ (శ్రీచక్ర)**

అశేష జనావాహిని అశ్రునయనాల మధ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ అంత్యక్రియలు బుధవారం రామచంద్రాపురం మండలం, బొప్పరాజుపల్లె గ్రామంలో జరిగాయి. ఉదయం గ్రామానికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయన పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి స్వయంగా పాడె మోశారు. విషాదవదనంలో మునిగిపోయిన భార్య నూర్జాన్ బీ, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

అత్యంత ఆప్తుడుని కోల్పోయాం..!!

మొదట నుంచి ప్రజా సేవకు మహమ్మద్ రఫీ జీవితం అంకితం చేశారని పులివర్తి నాని అన్నారు. గతంలో కో ఆప్షన్ సభ్యుడుగా ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. పార్టీ పట్ల నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన అత్యంత ఆప్తుడు మహమ్మద్ రఫీని కోల్పోయామని ఆవేదన చెందారు. పార్టీలకు అతీతంగా ఆయన కోసం తరలి వచ్చిన ప్రజలను చూస్తే మహమ్మద్ రఫీ వ్యక్తిత్వం అర్థం చేసుకోవచ్చని చెప్పారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పిల్లలకు ఉచిత విద్యా, కుటుంబానికి



ఆర్థిక సాయం...

మహమ్మద్ రఫీ పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రాబోవు అకడమిక్ ఇయర్ (విద్యా సంవత్సరం) ఉచిత విద్య అందిస్తామని పులివర్తి నాని అన్నారు. అలాగే పార్టీ నుంచి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. మహమ్మద్ రఫీ నా కోల్పోవడం పార్టీకి తీరని లోటని మరోసారి స్పష్టం చేశారు.

# అధికారంలోకి వస్తే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు

**స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి అవకాశాల్లోనూ వర్తింపు**

**కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి**

**మేడారం,అక్టోబరు 11,శ్రీ చక్ర:**

బీజేపీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాగానే.. రాష్ట్రంలో వారి జనాభా ప్రాతిపదికన 10 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి అవకాశాల్లోనూ గిరిజన యువతీ, యువకులకు ఈ రిజర్వేషన్లను అమలు చేస్తామని ఆయన వెల్లడించారు.

బుధవారం ములుగు జిల్లా మేడారంలో కొలువైన వనదేవతలు సమ్మక్క, సారలమ్మల దర్శనం చేసుకున్న కేంద్రమంత్రి.. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగానకు గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని, దీని నిర్మాణానికి తొలి విడతగా దాదాపు రూ.900 కోట్లను కేటాయించడంతోపాటుగా.. ఈ విశ్వవిద్యాలయానికి సమ్మక్క, సారక్క పేరును పెట్టిన ప్రధానమంత్రికి.. గిరిజన సమాజం తరపున, తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా.. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు, గిరిజన వీరుల త్యాగాలను యావద్భారతం స్మరించుకునేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు.

హైదరాబాద్ లో రూ. 25 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో గిరిజన స్మారక మ్యూజియం నిర్మాణం చేపట్టబోతున్న విషయాన్ని, 6.5 కోట్ల కేంద్ర నిధులతో గిరిజన పరిశోధన సంస్థ ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విషయాన్నీ ఆయన వెల్లడించారు. ములుగు జిల్లాలోని రుద్రేశ్వర ఆలయం (రామప్ప గుడి)కి యునెస్కో గుర్తింపు తీసుకొచ్చే విషయంలోనూ ప్రధానమంత్రి ప్రత్యేక చొరవతీసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి గుర్తుచేశారు.

తెలంగాణ గిరిజన సమాజాభివృద్ధి కోసం.. ఇటీవలే మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ములుగులో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయ స్థాపనకు పచ్చజెండా ఊపడంతోపాటుగా.. రూ.889 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జరిగిన కేబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర వేశారు. ఈ సెంట్రల్ యూనివర్సిటీకి మన ఆరాధ్యదేవతలైన 'సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం'గా పేరు పెట్టడం.. గిరిజన సంస్కృతికి, తెలంగాణ సంప్రదాయాలకు మోదీ గారు ఇస్తున్న గౌరవానికి నిదర్శనం. ఈ యూనివర్సిటీ ద్వారా..తెలంగాణ గిరిజన సమాజం రూపురేఖలే మారిపోతాయి. ఇందులో సందేహం లేదు. మన ములుగు జిల్లాలో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం.. దీనికి మన వన దేవతల పేర్లు పెట్టడం.. రూ.889 కోట్లు కేటాయించిన సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి మీ అందరి తరపున, తెలంగాణ ప్రజలందరి తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాను.దీంతోపాటుగా గిరిజనుల కోసం ఏకలవ్య మోడల్ స్కూళ్లు, గిరిజన ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, గిరిజన పోరాట యోధులను గౌరవించుకునేలా.. వారి స్మారకంగా.. దేశవ్యాప్తంగా మ్యూజియాల నిర్మాణానికి నిధుల కేటాయింపు చేస్తోంది.

దీంట్లో భాగంగానే.. తెలంగాణ గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా.. స్వాతంత్ర్య పోరాటం, రజాకార్ల ఆకృత్యాలపై పోరాడిన గిరిజన వీరులకు సరైన గుర్తింపును ఇస్తూ.. రూ. 34 కోట్లతో హైదరాబాద్ లోని ఆబిడ్స్ లో గిరిజన స్మారక మ్యూజియం నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది.ఇది కాకుండా.. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో విద్యారంగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ వర్గాల్లో అక్షరాస్యతను పెంపొందించే లక్ష్యంతో రూ.420 కోట్లతో.. 17 కొత్త 'ఏకలవ్య పాఠశాలలను' కేంద్రం ఏర్పాటుచేసిందదని అన్నారు.

# టోఫెల్ పేరుతో దోచేస్తున్నారు

**విజయవాడ, అక్టోబరు 11శ్రీ చక్ర**

ప్రభుత్వ స్కూళ్లలో ఉపాధ్యాయులను నియమించుకుండా టోఫెల్ పేరుతో ఓ సంస్థతో ఒప్పందం చేసుకుని ఏటా రూ.1052 కోట్లకు ఎసరు పెట్టారని సీఎంజగన్‌పై జనసేన సంచలన ఆరోపణలు చేసంది. విచిత్రమైన పథకంతో ఖజానాకు కన్నం వేస్తున్నారన్నరా?. 3 నుంచి 10 విద్యార్థులకు ఏ మాత్రం ఉపయోగపడని టోఫెల్ పరీక్ష ను బలవంతంగా రుద్?దందుకు ఈటీఎస్ వెంటపడి మరి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఏటా రూ.1052 కోట్లకు ఎసరు పెట్టి ఏకంగా 2027 వరకు పథకం ఎంఓయూ కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఇంటికివెళ్లిపోయే వైసీపీ సర్కార్ హడావిడి ఒప్పందం వెనుక భారీ స్కాం ఉందన్నరు. అంబేడ్కర్ పేరుతో ఉన్న విదేశీ విద్యా పథకాన్ని గాడి తప్పించారని.. జగన్ పేరుతో విదేశీ పథకం తెచ్చి ఏం సాధించారని నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు తెనాలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టోఫెల్ పై ప్రభుత్వ ఒప్పందాల వివరాలను బయట పెట్టారు. గత మేలో ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్ అనే సంస్థతోప్రభుత్వం ఒప్పందం చేసుకున్నారు. విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పరీక్షించేందుకు టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ యాజ్ ఏ ఫారెన్ లాంగ్వేజ్ టోఫెల్ అనే పరీక్ష నిర్వహిస్తారు.సాధారణంగా విదేశాలకు వెళ్లి చదువుకోవాలనుకునే విద్యార్థులు డిగ్రీ అయిన తర్వాత ఈ పరీక్ష రాస్తారు. ఒక వేళ ఫెయిలయితే ట్రైనింగ్ తీసుకుంటారు. కేవలం విదేశాలకు వెళ్లి చదువుకోవాలని అనుకునేవారికి మాత్రమే..ఈ టోఫెల్ వల్ల ఉపయోగం ఉంటుంది. అయితే, ఏపీలో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కూడా టోఫెల్ కు సన్నద్ధం చేయాలని నిర్ణయం తీసుకుంది. రభుత్వ విద్యార్థులకుటోఫెల్ శిక్షణ కోసం ఏపీ సర్కారు ఈటీఎస్ తో ఒప్పందం కుదుర్చుకుంది.గత మేలో సీఎం జగన్, ఈటీఎస్ సీనియర్ డైరెక్టర్ అలైన్ డౌమాస్, ఉన్నతాధికారులు, ఈటీఎస్ ప్రతినిధులు సమావేశమయ్యారు.ప్రభుత్వ విద్యార్థులను టోఫెల్ దిశగా తీర్చిదిద్దడంపై ఈటీఎస్ తో ఒప్పందంపై ఇరువర్గాలు సంతకాలు చేశారు. 3 నుంచి 5 తరగతుల వారికి టోఫెల్ ప్రైమరీ పరీక్ష... 6 నుంచి 9 తరగతుల వారికి టోఫెల్జూనియర్ స్టాండర్డ్ పరీక్ష నిర్వహించేలా ఒప్పందం చేసుకుననారు. 10వ తరగతిలో విద్యార్థులు మాట్లాడే నైపుణ్యాలను అంచనా వేసేందుకు స్పీకింగ్ ఎగ్జామ్ ఉంటుంది. ఈటీఎస్ తో ఒప్పందంలో భాగంగాటోఫెల్ యంగ్ స్టూడెంట్ సిరీస్, టోఫెల్ ప్రైమరీ ప్యాకేజి, టోఫెల్ స్టాండర్డ్ ప్యాకేజి, టోఫెల్ జూనియర్ స్పీకింగ్ పరీక్ష నిర్వహిస్తారు. టోఫెల్ కు సన్నద్ధం చేసే క్రమంలో 3 నుంచి 9వ తరగతుల్లో ఒక్కొక్కవిద్యార్థికి రూ.7.50 చొప్పున ప్రభుత్వం ఈటీఎస్ కు చెల్లిస్తుంది. 5 నుంచి 9వ తరగతుల్లో రీడింగ్, లిజనింగ్ పరీక్షల్లో ఉత్తీర్ణులైతే ఒక్కొక్కరికి రూ.600 చెల్లిస్తారు. 9వ తరగతిలో మాట్లాడడంలోఉత్తీర్ణులైన వారికి ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున ఇస్తారు.

# 'రూల్స్ రంజన్'పై ప్రేమను కురిపించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు: దర్శకుడు రత్నం కృష్ణ



రూల్స్ రంజన్ నాకు ఎప్పటికీ ప్రత్యేకమైన సినిమా. ఇది నా శ్రమతో కూడిన ప్రేమ, పూర్తి వినోదాత్మకంగా రూపొందించి మీ అందరి ముఖాల్లో చిరునవ్వులు నింపడానికి చేసిన ప్రయత్నం. ఇది విడుదలైనప్పటి నుండి ప్రేమతో ముంచెత్తినందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీ మెసేజ్‌లు, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా పోస్ట్‌లతో నా హృదయం నిండిపోయింది. బిగ్ స్క్రీన్‌పై మీరు నిజంగా ఆస్వాదించే సినిమాలను రూపొందించాలనే ప్రేరణను నాలో పెంచింది. సినిమా ప్రమోషన్స్ నుండి విడుదలయ్యే వరకు ఎంతో ఉత్సాహంగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువెళ్లిన మీడియాకు కృతజ్ఞతలు. నా నటీనటులు కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి మరియు వివిధ పరిశ్రమలకు చెందిన ఇతర ప్రతిభావంతులైన కళాకారులు, నా సాంకేతిక నిపుణులు – సినిమాటోగ్రాఫర్ ఎంఎస్ దులీప్ కుమార్, స్వరకర్త అమ్రిష్ మరియు ముఖ్యంగా నా నిర్మాతలు దివ్యాంగ్ లావానియా, మురళీ కృష్ణ వేమూరి, రింకు కుక్రెజ, నా అసిస్టెంట్లు ఇలా మొత్తం టీం లేకుండా ఇది సాధ్యమయ్యేది కాదు.భవిష్యత్తులో కొత్త, పెద్ద, గొప్ప కథలతో మిమ్మల్ని మరింత అలరిస్తానని ఆశిస్తున్నాను.

# అక్టోబర్ 13న రిలీజ్ అవుతోన్న మా 'నీతోనే నేను' సినిమా



అక్టోబర్ 13న రిలీజ్ అవుతోన్న మా 'నీతోనే నేను' సినిమా చూసిన ఆడియెన్స్..ఓ మంచి సినిమా చూశామనే ఫీలింగ్‌తో బయటకొస్తారు: చిత్ర నిర్మాత ఎమ్.సుధాకర్ రెడ్డి 'సినిమా బండి' ఫేమ్ వికాష్ వశిష్ట హీరోగా మోక్ష, కుషిత కళ్లపు హీరోయిన్లుగా శ్రీమామిడి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అంజిరామ్ దర్శకత్వంలో ఎమ్.సుధాకర్ రెడ్డి నిర్మించిన చిత్రం 'నీతోనే నేను'. అక్టోబర్ 13న రిలీజ్ అవుతోన్న ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మెదక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులతో పాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.... చిత్ర నిర్మాత ఎమ్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ""నీతోనే నేను' కథను రాయటానికి డిసెంబర్ నుంచి మే వరకు ఎంటైర్ టీమ్‌తో కలిసి డిస్కషన్ చేసుకుంటూ వచ్చాను. మే నెలలో కథ పూర్తి కాగానే షూటింగ్‌ను స్టార్ట్ చేశాం. కేవలం 33 రోజుల్లోనే సినిమా షూటింగ్‌ను కంప్లీట్ చేశాం. సింగిల్ షెడ్యూల్‌లో ప్లానింగ్ ప్రకారం మూవీని పూర్తి చేశాం. డైరెక్టర్ అంజి రామ్, మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్, డాన్స్ మాస్టర్ అనీష్, కో డైరెక్టర్ కిరణ్, సినిమాటోగ్రాఫర్ మురళీ మోహన్‌గారు సహా అందరికీ థాంక్స్. టీచర్స్ మీద సినిమా చేస్తున్నారేంటి అని ఈ జర్నీలో నన్ను చాలా మంది అడిగారు. అంటే మంచి కమర్షియల్ సినిమా చేయవచ్చు కదా అనేది వాళ్ల అభిప్రాయం. కానీ నా ఉపాధ్యాయుల మీద, నా కథ మీద, నా టీమ్ మీద, నా మీద నాకు ఉన్న నమ్మకంతో ముందుకు అడుగులు వేస్తూ వచ్చాను. అక్టోబర్ 13న ఈ సినిమా రిలీజ్‌కి సిద్ధం చేశాను. నా టీమ్‌తో కలిసి సినిమాను చూశాం. సినిమా చాలా బావుందని నా టీమ్ సభ్యులు చెప్పారు. వంద శాతం సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని సినిమా చూసిన వారు చెబుతున్నారు. కచ్చితంగా 'నీతోనే నేను' సినిమాను చూసిన మెదక్ వాళ్లందరూ...మా ప్రాంతవాసి చేసిన సినిమా అని గొప్పగా చెప్పుకుంటారు. మంచి సినిమా చూశామని ప్రేక్షకులు చెబు?తారు" అన్నారు. దర్శకుడు అంజిరామ్ మాట్లాడుతూ "మెదక్‌లో 'నీతోనే నేను' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించటం చాలా ఆనందంగా ఉంది. నాలుగు నెలల పాటు ఎంటైర్ టీమ్ కష్టపడింది. అందువల్లే సినిమాను అక్టోబర్ 13న రిలీజ్ చేయటానికి సిద్ధమయ్యాం. మా సినిమాటోగ్రాఫర్ మురళీ మోహన్ రెడ్డిగారు, మా మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్‌గారు ఈ జర్నీలో అందించిన సపోర్ట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. యాక్టర్స్ హీరో వికాస్ వశిష్ట, మోక్ష, కుషిత కళ్లపు, ఆకెళ్ల సహా అందరూ చక్కగా నటించారు. ఇక నిర్మాత సుధాకర్ రెడ్డిగారైతే మా వెనుకుండి ముందుకు నడిపించారు. ఇండస్ట్రీలోకి కొత్తగా అడుగు పెట్టినప్పటికీ ఆయన డెడికేషన్, కమిట్‌మెంట్‌తో సినిమాను కంప్లీట్ చేశారు. ఆయన అందించిన సపోర్ట్‌కి ధన్యవాదాలు. కిరణ్‌గారికి, తేజగారికి, ఎడిటర్ ప్రతాప్ సహా టీమ్‌కి థాంక్స్. అక్టోబర్ 13న థియేటర్స్‌లోకి వస్తున్నాం" అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎమ్.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ "సమాజాన్ని గొప్పగా తీర్చి దిద్దే టీచర్స్‌కి సంబంధించిన కథతో 'నీతోనే నేను' సినిమా చేశాం.

# టైగర్ నాగేశ్వరరావు' లాంటి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ తో పరిచయం కావడం చాలా ఆనందంగా వుంది: హీరోయిన్ నూపుర్ సనన్

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్‌ల క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్స్. గ్రిప్పింగ్ టీజర్, మ్యాసివ్ ట్రైలర్, చార్ట్‌బస్టర్ పాటలతో టైగర్ ఇప్పటికే నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తుంది. అక్టోబర్ 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఈ చిత్రంలో హీరోయిన్ గా నటించిన నూపుర్ సనన్ విలేకరుల సమావేశంలో 'టైగర్ నాగేశ్వరరావు' విశేషాలని పంచుకున్నారు.

'టైగర్ నాగేశ్వరరావు'లో మీ పాత్ర గురించి చెప్పండి ?

'టైగర్ నాగేశ్వరరావు' లో నా పాత్ర పేరు సార. తను మార్వాడీ అమ్మాయి. తనది సోల్ ఫుల్ క్యారెక్టర్. తను ఎవరినైనా ప్రేమిస్తే వారి కోసం ఏదైనా చేసే అమ్మాయి. ఇది నా మొదటి సినిమా.  నా పాత్ర కమర్షియల్ గా ఉంటూనే పెర్ఫార్మెన్స్ కూడా స్కోప్ ఉన్న రోల్ ఇది. మొదటి సినిమాకే ఇలాంటి ఛాలెంజింగ్ పాత్ర దొరకడం ఆనందంగా వుంది. ఈ సినిమాతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు.. ఈ సినిమా చేయడానికి మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏమిటి ? మొదటిది.. మాస్ మహారాజా రవితేజ గారు. ఆయన సినిమాలో చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. రెండోది.. అభిషేక్ అగర్వాల్ ప్రొడక్షన్. ఇప్పటికే కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 లాంటి పాన్ ఇండియా విజయాలు ఇచ్చారు. ఇది నాకు మంచి లాంచింగ్ ప్రాజెక్ట్ అవుతుందని భావించాను. అలాగే దర్శకుడు వంశీ గారు. ఈ పాత్ర కోసం దాదాపు 200 మందిని ఆడిషన్స్ చేశారని తెలిసింది. ఈ పాత్రకు నేను యాప్ట్ గా వుంటానని ఆయన బిలీవ్ చేయడం నాకు చాలా నమ్మకాన్ని ఇచ్చింది. ఇది పీరియడ్ సినిమా కదా.. ఈ పాత్ర కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు ? దర్శకుడు వంశీ గారు ఈ కథపై దాదాపు మూడేళ్ళు రీసెర్చ్ చేశారు. ఏ పాత్ర ఎలా ఉండాలో ఆయనకి చాలా క్లారిటీ వుంది. హీరోయిన్ హెయిర్ బ్యాండ్ ఎలా ఉండాలో కూడా క్లియర్ గా రాసుకున్నారు. ఆయన చెప్పినట్లుగా నటించాను. రవితేజ గారి సినిమాలు చూశారా ? ఆయనతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ? దాదాపు అన్నీ సినిమాలు చూశాను. రవితేజ గారు ఒరిజినల్ విక్రమ్ రాథోడ్. రవితేజ యాక్టింగ్ అమేజింగ్. ఆయన కామిక్ టైమింగ్ అద్భుతంగా వుంటుంది. మాస్ మహారాజా టైటిల్ రవితేజ గారికి యాప్ట్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయన హిందీ చాలా అద్భుతంగా వుంటుంది. షూటింగ్ లో చాలా సపోర్ట్ చేశారు. ఆయన వలన లాగ్వేంజ్ బారియర్ తొలిగిపోయింది.

కృతిసనన్ నుంచి ఎలాంటి సలహాలు తీసుకున్నారు ?

తన జర్నీ కూడా తెలుగు నుంచి ప్రారంభమైయింది. మా ఇద్దరి అభిరుచులు వేరుగా ఉంటాయి. తను నాకు ఇచ్చిన ఒకే ఒక సలహా.. "నువ్వు నీలా వుండు' అని చెప్పింది. నేను కూడా అదే ఫాలో అవుతాను.

సౌత్ సినీ పరిశ్రమ ఎలా అనిపించింది ?

సౌత్ ఇండస్ట్రీ చాలా ఆర్గనైజ్ గా వుంటుందని విన్నాను. ఈ సినిమాతో ప్రత్యక్షంగా చూశాను. చాలా గౌరవంగా మర్యాదగా చూసుకున్నారు. చాలా సపోర్ట్ చేశారు. అలాగే టెక్నికల్ గా చాలా స్ట్రాంగ్ వుంటారు ఇక్కడ. మధి గారు, జీవి ప్రకాష్ గారు బ్రిలియంట్ వర్క్ ఇచ్చారు.

మీకు ఇష్టమైన హీరోయిన్స్ ఎవరు ?

సాయి పల్లవి అంటే చాలా ఇష్టం. ఫిదా చూసి ఫిదా అయిపోయాను.  అలాగే అనుష్క శెట్టి, కీర్తి సురేష్ అంటే కూడా ఇష్టం.



టాలీవుడ్ లో ఇష్టమైన హీరోలు ?

నాని గారు అంటే ఇష్టం. అలాగే రామ్ పోతినేని, విశ్వక్ సేన్ కూడా ఇష్టం.


భవిష్యత్ లో ఎలాంటి పాత్రలు చేయాలని వుంది ?

అన్ని రకాల పాత్రలు చేయాలని వుంది. అలాగే ఒక బలమైన ఫీమేల్ ఓరియంటెడ్ సినిమా చేయాలని వుంది. ప్రస్తుతం నవాజుద్దీన్ సిద్ధికి తో ఓ సినిమా చేస్తున్నాను.

# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, పంజా వైష్ణవ్ తేజ్ ల 'ఆదికేశవ' నుంచి జి.వి.ప్రకాష్ కుమార్ స్వరపరిచిన ప్రేమ గీతం 'హే బుజ్జి బంగారం' విడుదల



పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల కలిసి తొలిసారిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న 'ఆదికేశవ' చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం పూర్తి ఫ్యామిలీ మరియు యాక్షన్ ఎంటర్‌టైనర్. తక్కువ సమయంలోనే వైవిధ్యమైన జోనర్‌లతో తనదైన ముద్ర వేసిన పంజా వైష్ణవ్ తేజ్ మొదటిసారి యాక్షన్ ఫిల్మ్ లో నటిస్తుండటం విశేషం.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా విభిన్న చిత్రాలతో అలరిస్తోంది. ఇటీవల 'మ్యాడ్'తో బ్లాక్ బస్టర్ అందుకున్న సితార.. దీపావళికి ఆదికేశవతో ఆ విజయపరంపరను కొనసాగించాలని చూస్తోంది.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆదికేశవ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. శ్రీకాంత్ ఎన్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే 'సిత్తరాల సిత్రావతి' అనే పాట విడుదలైంది. విడుదల కాగానే ఈ పాట వైరల్‌గా మారింది. ఈ పాట సంగీతం, సాహిత్యం శ్రోతలను విశేషంగా ఆకట్టుకొని ప్రశంసలు కురిపించాయి. ఆ పాటలోని శ్రీలీల, పంజా వైష్ణవ్ తేజ్ డ్యాన్స్ మూమెంట్‌లు కూడా వైరల్‌గా మారి ప్రేక్షకుల మెప్పు పొందాయి. ఇప్పుడు, ఆదికేశవ చిత్రం బృందం "హే బుజ్జి బంగారం" అనే మెలోడీని విడుదల చేసింది. ఈ పాట అబ్బాయి ప్రేమను తెలుపుతూ సాగింది. ముఖ్యంగా అద్భుతమైన సాహిత్యం ఈ సంవత్సరం ప్రతి రొమాంటిక్ ప్లేలిస్టులో ఈ పాటను భాగం చేసేలా ఉంది. జి.వి.ప్రకాష్ సంగీతం ఈ రొమాంటిక్ పాటకి ఓ కొత్త అనుభూతిని జోడించింది. ఈ పాటకు సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి ఎంతో అర్థవంతమైన, అద్భుతమైన సాహిత్యాన్ని అందించగా.. అర్మాన్ మాలిక్, యామిని ఘంటసాల ఎంతో అందంగా ఆలపించారు.ఆదికేశవ టీమ్ ఈ చిత్ర విజయం పట్ల చాలా నమ్మకంగా ఉంది. పాటలు, టీజర్‌ల ద్వారా ప్రేక్షకులలో ఏర్పడిన అంచనాలు, ఆసక్తి ఈ చిత్రానికి ఘన విజయాన్ని అందిస్తాయని చిత్ర బృందం ఆశిస్తోంది. జోజు జార్జ్, అపర్ణా దాస్ ఈ సినిమాతో తెలుగు సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. ఆదికేశవ చిత్రం నవంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**